
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 16, ఏప్రిల్ 2025 | 16 పేజీలు



## భూ భారతిపై అవగాహన కల్పించేందుకు షెడ్యూల్ తయారు చేయాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

16వ పేజీలో..

# సంఘ బంధం నిధులు.. స్వాహా!

**సొమ్మొకరిది.. సోకొకరిది..**

- లొసుగులతో కోటి రూపాయలు గోల్ మాల్
- దొరికినంత... దోచేస్తున్న... వివోఏలు
- మహిళా సంఘాలకు చెందిన సొమ్ము మింగిన ఘనులు...?
- వివోఏల చేతివాటం
- చోద్యం చూస్తున్న అధికారులు
- నీకింత..... నాకింత.... పద్ధతిలో పంచుకుంటున్న అధికారులు, వివో ఏలు
- అందరూ... అందరే.. అందుకే గప్ చిప్

హుజూర్ నగర్( గరిడేపల్లి), ప్రభాతవార్త :

అడిగేవారే లేకుంటే.. అవినీతికి అడ్డేముంది. దొరికినంత దోచుకుందాం.. నీకింత.. నాకింత.... పంచుకుందాం గుట్టుగా నడుపుకుందాం. ఇంకేముంది సొమ్మొకరిది..... సోకొకరిది. కష్టం ఒకరిది..... ఫలితం మరొకరిది. ఇలా చెప్పుకుంటూ పోతే లొసుగులు ఉండాలే కానీ...... సొమ్ము స్వాహా చేయడానికి ఇబ్బంది ఏముంది. కాస్త తెలివిని ప్రదర్శిస్తే.. చేతినిండా డబ్బులే.. కానీ అవి కష్టం చేస్తే వచ్చేవి కావు. మోసం చేసి స్వాహా చేసిన డబ్బులు.. పిల్లి ఎవరు చూడటం లేదు అనుకుని పాలు తాగినట్లుగా.. తాము చేసే అవినీతి ఎవరికి తెలియకుండా చేస్తున్నామని భ్రమపడితే.. ఎప్పుడు ....ఎక్కడో..... ఏదో ఒక సమయాన అవినీతి బండారమంతా బయటకు కక్కాల్సిందే.. అనే విషయాన్ని మరిచి.... తమకు ఎదురు లేదు అన్న చందంగా.. మహిళల కష్టపడి సంపాదించుకున్న సొమ్మును చక్కగా కాజేస్తున్నారు. ఇదంతా సంఘం బంధంలో శ్రీనిధి ద్వారా విడుదలైన నిధుల రికవరీలో జరుగుతున్న అవినీతి రాకెట్. దీనిలో జరుగుతున్న అవినీతి చేసే వారికి తప్ప డబ్బులు ఇస్తున్న మహిళలకు తెలియకుండా జరుగుతున్న తంతు ఇది.. శ్రీనిధి అధికారులకు సంఘ బంధం అధికారులకు ఈ అవినీతి బాగోతం అంతా తెలిసినప్పటికీ అధికారికంగా ఫిర్యాదులు రాకపోవడంతో వారు కూడా తమ కెందుకులే అన్న ధోరణితో తమ పని తాము చేసుకుంటూ పోతున్నారు.

ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడు అన్న సామెతను రుజువు చేసే విధంగా రికవరీ సొమ్మును వసూలు చేసే వారే వాడుకోవటం కాదు కాదు కాదు దోచుకోవడం చేస్తుంటే అడిగే వారే లేకపాయే....?. ప్రశ్నించే వారే కరువాయే...? దీంతో తాము ఆడింది ఆట పాడింది పాట అన్న చందంగా దొరికినంత దోచుకునేందుకు పోటీలు పడుతూ అవినీతి ఎపిసోడ్ లోతమ భాగస్వామ్యాన్ని ఏ మేరకు చేశాము. ఏ స్థాయిలో

2లో..







# అవ్వలకు తప్పని తిప్పలు

2వ పేజీలో..

- ఆసరాకు తప్పని కాసుల కొరత
- ఏప్రిల్ గడుస్తున్నా.. ఫిబ్రవరి నెల పెన్షన్‌లనే పంపిణీ
- కొత్త పెన్షన్‌ల కోసం తప్పని నిరీక్షణలు

భువనగిరి, ప్రభాతవార్త :

నిలువ నీడ లేని నిరుపేదలను అక్కున చేర్చుకుంటున్న ఆసరా పెన్షన్‌లకు నిధుల సమస్య వెంటాడుతోంది. ఏప్రిల్ మాసం గడుస్తున్నా... ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఆసరా పెన్షన్ డబ్బులనే గ్రామాల్లో బట్వాడా చేస్తున్నారు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 99,905 పెన్షన్‌లు లబ్ధిదారులు ఉన్నారు. అందులో 37,079 మంది వృద్ధాప్య, 37,021 మంది వితంతు, 12,300ల మంది దివ్యాంగులు, 5757 మంది గీతా కార్మికులు, 3117 మంది చేనేత కార్మికులు, ఫైలేరియా కింద 525, డయాలసిస్ కింద 102, ఒంటరి స్త్రీల కింద 2501, బీడీ కార్మికుల కింద 925 మంది ప్రతి నెల ఆసరా పథకం కింద పెన్షన్ డబ్బులు పొందుతున్నారు. ఇదిలా ఉండగా ... గత ప్రభుత్వ హయాంలో 200 ఉన్న పెన్షన్‌ను 1000లకు


# నూతన విద్యావిధానానికి.. శ్రీకారం

- పూర్వ ప్రాథమిక తరగతులు
- ప్రతి జిల్లాలో 30 పాఠశాలల ఎంపిక
- అంగన్ వాడి కేంద్రాలున్న పాఠశాలలకు ప్రాధాన్యత
- పాఠశాలలను గుర్తించిన అధికారులు
- వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టపరిచేందుకు ప్రైవేటు విద్యా రంగానికి దీటుగా తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానాలకు శ్రీకారం చుట్టింది. ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్య వరకు పలు సంస్కరణలు తీసుకొస్తూ బలోపేతానికి చర్యలు చేపట్టింది. ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో నిర్వహిస్తున్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చదువు పూర్తి చేసుకున్న చిన్నారులను ప్రథమ తరగతిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించేందుకు ఒకవైపు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మరోవైపు తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు. ఎలాగైనా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలో అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులను

2లో..



## సంఘ బంధం నిధులు స్వాహా

(మొదటి పేజీ తరువాయి..)

స్వాహా చేశాము అన్న విషయాలను సరదాగా చర్చించుకుంటున్నారంటే పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థమవుతుంది. ఏ జంకు గొంకు లేకుండా డబ్బులు సొంతానికి వాడుకునే పేరుతో చేస్తున్న స్వాహాల పర్వం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న విషయం కళ్ళకు కట్టినట్టుగా కనబడుతుంది.్ప ఇదంతా గరిడేపల్లి మండలంలోని సంఘ బంధంలో జరుగుతున్న అవినీతి తంతు.

అధికారుల లెక్కల ప్రకారం 45 లక్షలు అవినీతి జరిగిందని లెక్కలు చెబుతుండగా అనాధికారికంగా మరో 60 లక్షల రూపాయలు అవినీతి జరిగిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తానికి సంఘ బంధంలో పనిచేస్తున్న వివోఏల అవినీతి బాగోతం ఇటీవల జరిగిన ఆడిట్లో బయలు పడ్డది..... వివో ఎ స్వాహా పర్వాన్ని తట్టుకోలేక కొన్ని గ్రామాల్లోని సమ భావన సంఘంలోని మహిళలు ఏకంగా పోలీస్ స్టేషన్ లోనే ఫిర్యాదు చేసిన సంఘటనలు ఉన్నాయి... మండలంలోని కల్మలచెరువు గ్రామంలో గతంలో పనిచేసిన ఒక వివో ఏ అవినీతి నిర్వాహకంపై గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా విచారణలో ఉంది. సదరు వివో ఏ సమభావన సంఘాలకు చెందిన మహిళల డబ్బులను 25 లక్షల రూపాయలను కాజేసినట్లుగా ఆరోపణలు ఉండగా అధికారికంగా మాత్రం 8 లక్షల వరకు స్వాహా చేసినట్లు తెలిసింది. ఎల్బీనగర్ గ్రామంలో పనిచేస్తున్న వివోఏ 50 లక్షల రూపాయలు పైగా సొంతానికి వాడుకున్నట్లు ఆరోపణలుండగా అధికారుల లెక్కల ప్రకారం దాన్ని 21 లక్షల రూపాయలుగా తేల్చారు. దీంతోపాటు ఎర్రగుంట గ్రామానికి చెందిన వివో 10 లక్షల రూపాయలు స్వాహా చేయగా, పొనుగోడు గ్రామానికి చెందిన ఒక వివో ఏ 20 లక్షల రూపాయలు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉండగా అధికారుల లెక్కల ప్రకారం 15 లక్షల రూపాయలు స్వాహా చేసినట్లుగా తేల్చారు. మండలంలోని రేగులగడ్డ తండా గ్రామంలో ఒక వివో ఏ 350000, మర్రికుంట గ్రామానికి చెందిన ఒక వివోఏ 4 లక్షల 5 వేలు స్వాహా చేసినట్లు అధికారికంగా లెక్కల్లో తేలింది. వీటిలో ఎర్రగుంట గ్రామానికి చెందిన వివో ఏ నుంచి రికవరీ చేసినట్లుగా అధికారులు తెలిపారు. మండలంలో 984 సమ భావన సంఘాలు ఉండగా, 45 సంఘ బంధాలు పనిచేస్తున్నాయి. శ్రీనిధి ద్వారా సంఘాలకు నిధులు మంజూరు చేస్తున్నారు. ఈ నిధులను రికవరీ చేసేందుకు మండలంలో 44 మంది వివోఏలు పనిచేస్తున్నారు. వీరిలో నలుగురు ఐదుగురు మినహాయించి మిగిలిన వివో ఏలు రుణం పొందిన సమ భావన సంఘాల మహిళల నుంచి డబ్బులు తీసుకుని సొంతానికి వాడుకునే పేరుతో దోచుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ ఆధారాలు దొరికితేనే, ఫిర్యాదులు చేస్తేనే విచారణ జరుపుతామనే పేరుతో తప్పించుకుంటున్నారు. గరిడేపల్లి సంఘ బంధాల పరిధిలో ఆరుగురు వివో ఏ లు 43 లక్షల 15 వేల రూపాయలు స్వాహా చేసినట్లుగా ఇటీవల అధికారులు చేసిన ఆడిట్లో బట్టబయలైంది. ఇదంతా అధికారికంగా బయటపడిన విషయం..... కానీ అనధికారికంగా మరో 60 లక్షల రూపాయల వరకు మండలంలోని వివోఏలు సొంతానికి వాడుకున్నారు అనే పేరుతో దోచుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సమ భావన సంఘాల మహిళల వద్ద డబ్బులు రికవరీ చేసిన సమయంలో సంబంధిత వివో ఏలు రసీదు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఏ ఒక్కరికి రసీదు ఇచ్చిన దాఖలాలు కనిపించడం లేదు. సమ భావన సంఘాల మహిళల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వివో ఏలు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. సమ భావన సంఘాల మహిళలు మాత్రం తాము తీసుకున్న రుణానికి డబ్బులు చెల్లిస్తున్నామని భావనతో ఉంటున్నారు. కానీ మహిళలు చెల్లించిన డబ్బులు శ్రీనిధి బ్యాంకు కి చేరడం లేదు. ఈ తతంగం అంతా మూడు పువ్వులు ఆరు కాయలు గా కొనసాగుతోంది. రెండేళ్ల క్రితం గరిడేపల్లి సంఘ బంధంలో స్త్రీనిధి నిధులు పెద్ద ఎత్తున స్వాహా జరిగినట్లు ఆరోపణలు వెల్లివెట్టడంతో ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవడం మొదలు పెట్టడంతో ఏకంగా గరిడేపల్లి, పెన్ పహాడ్, పాలకవీడు మండలాలను చూస్తున్న శ్రీనిధి మేనేజర్ ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోయాడు. గ్రామాల్లో వివోఏలు ఎన్ని లక్షల్లో స్వాహా పరివానికి తెరలేపడానికి వెనుక కొంతమంది అధికారుల హస్తం కూడా ఉన్నదన్న ఆరోపణలు వినపడుతున్నాయి. కొన్నిచోట్ల రాజకీయ అండ దండ, మరికొన్నిచోట్ల అధికారుల అండ ఉండటంతోనే వివోఏలు తమ స్వాహా పర్వాలను యదేచ్ఛగా సాగిస్తున్నారని సమ భావన సంఘాల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండలంలోని సంఘ బంధాల పరిధిలో పనిచేస్తున్న వివోఏలు డబ్బులు కట్టిన మహిళలకు రసీదులు ఇవ్వాలని, ప్రతి నెల కట్టిన డబ్బులపై నివేదికలు సంబంధిత సంఘాలకు అందజేయాలని కోరుతున్నారు. ఉన్నతాధికారులు చొరవచూపి గరిడేపల్లి సంఘ బంధం పై పూర్తిస్థాయిలో విచారణ జరిపితే మరిన్ని వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది. మహిళా సంఘాల నుంచి వసూలు చేసే డబ్బుల విషయంలో వివో ఏలపై ప్రత్యేక నిఘా అధికారులు ఏర్పాటు చేస్తే కొంతమేరకు ఈ వాడుకోవటం కాదు దోచుకోవటం నివారించే అవకాశాలు ఉన్నాయని సంఘం మహిళలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమమాన సంఘాల మహిళల కష్టాన్ని వృధా కాకుండా వారు చెల్లించిన డబ్బులు వారి ఖాతాల్లోకి చేరే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని సమబాన సంఘాలు కోరుతున్నాయి.

**మహిళలకు చెందిన డబ్బులను వాడుకున్నది వాస్తవమే : ఏపీఎం శ్రీనివాస్**

ఈ విషయంపై ఏపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని కొంతమంది వివోఏలు సమ భావన సంఘాల మహిళలకు చెందిన డబ్బులను వాడుకున్నట్లు వాస్తవమేనని తెలిపారు. ఇటీవల జరిగిన ఆడిట్లో ఈ విషయాలు బయట పడ్డాయని సంబంధిత వివో ఏ ల నుంచి వారు వాడుకున్న డబ్బులను రికవరీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. డబ్బులు చెల్లించిన సంఘ మహిళలకు వివోఏలు వెంటనే రసీదులు ఇవ్వాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిధులు స్వాహా చేసిన వారిలో ఒకరి నుంచి ఇప్పటికే రికవరీ చేశామని మిగిలిన వారి నుంచి కూడా రికవరీ చేస్తామని ఆయన వివరించారు. వివో ఏలు ఎవరైనా సంఘం మహిళలకు సంబంధించిన డబ్బులను వాడుకుంటే వారి పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడమే కాక వారి నుంచి నుంచి రికవరీ చేయటం జరుగుతుందని తెలిపారు.

# అవ్వాలకు తప్పని తిప్పలు

(మొదటి పేజీ తరువాయి..)

మొదటి దఫాలో పెంచగా ... రెండోసారి రూ.1000 నుంచి రూ.2016 వరకు పెంచడం జరిగింది. జూన్ 2023 నుంచి దివ్యాంగులకు 2016 నుంచి రూ.4వేల చొప్పున ప్రతి నెల ఆసరా పెన్షన్ నిధులు పంపిణీ జరుగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం ఏప్రిల్ నెల గడిచిపోతున్నా ... ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఆసరా పెన్షన్ల పంపిణీ గ్రామాల్లో పంపిణీ జరుగుతుంది. ఈ ప్రక్రియ గత కొంతకాలంగా ఆసరా పెన్షన్లు రెండు నెలలకు ఒకసారి నెల గడిచిపోయిన తరువాత మరుసటి నెలలో ఆసరా పెన్షన్ డబ్బులను పంపిణీ చేయడం జరుగుతుంది. గత కొన్నేండ్లుగా అర్హులైన పెన్షన్ లబ్ధిదారుల దరికి కొత్త పెన్షన్లు మంజూరుకు నోచుకోకపోవడం ఒక ఎత్తు అయితే ఎన్నికల ముందు రూ.2వేల నుంచి రూ.4వేలకు, దివ్యాంగులకు రూ.4వేల నుంచి రూ.6వేలకు ఇస్తామన్న హామీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచిపోతున్న



నేటికి కార్యరూపం దాల్చడం లేదు. కేవలం వృద్ధాప్య పెన్షన్ పొందుతూ ఇంటి యజమాని చనిపోతే స్పౌజ్ కోట కింద మృతుని భార్యకు వృద్ధాప పెన్షన్ మంజూరు ప్రక్రియ జిల్లాలో కొనసాగుతుంది. గతంలో కూడా రెండు, మూడు నెలల పెన్షన్ డబ్బులను కోల్పోయామని పలువురు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. గత మూడు మాసాలుగా పెన్షన్ పట్వాడా పంపిణీ సక్రమంగా జరగడం లేదని, ఏప్రిల్ మాసం గడిచిపోతుంటే ఫిబ్రవరి నెలకు సంబంధించిన డబ్బులు పంపిణీ చేస్తున్న తీరు పట్ల పెన్షన్ పంపిణీ చేసే నిర్వాహకులను ఆసరా పెన్షన్ల లబ్ధిదారులు నిలదీస్తే సరైన సమాధానం చెప్పలేక దాటవేసే దోరణి అవలంబిస్తున్నారు. ఆసరా పెన్షన్ల పంపిణీకి నిధుల కొరత వేటాడుతుండడంతో పెన్షన్ల పంపిణీ ఆగుతూ, సాగుతున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచుతామన్న పెన్షన్ డబ్బులను పెంచడంతో పాటు యేండ్ల తరబడి నుంచి ఆగిపోయిన కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటు నెలవారీగా ఎటువంటి బకాయిలు లేకుండా సక్రమంగా పెన్షన్ డబ్బులు పంపిణీ చేయాలని ఆసరా లబ్ధిదారులు కోరుకుంటున్నారు.



## నూతన విద్యా విధానాలకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి..)

కూడా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించే పనులకు శ్రీకారం చుట్టారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్యను సైతం మెరువులు దిద్దేందుకు ప్రభుత్వము కంకణం కట్టుకుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అనేక రకాల చర్యలు తీసుకుంటూ మరో అడుగు ముందుకేసి అంగన్వాడీ కేంద్రాలున్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ బడులను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించింది. అంగన్ వాడి కేంద్రాలున్న ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాలను ఎంపిక చేసేందుకు నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన మేరకు విద్యాశాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్చించారు. ఇందుకు సంబంధించి పాఠశాలలను శిశు సంక్షేమ శాఖ అధికారులు గుర్తించారు. గుర్తించిన పాఠశాలల వివరాలను విద్యాశాఖకు అందజేసేందుకు సిద్ధమయ్యారు. మొదటి విడతగా రాష్ట్రంలోని ఒక్కొక్క జిల్లాలో 30 పాఠశాలలను ఎంపిక చేస్తారు. అంగన్వాడి కేంద్రాలు ఉన్న పాఠశాలలను ఎంపిక చేసి ప్రీ ప్రైమరీ తరగతులను నిర్వహిస్తారు. నర్సరీ ఎల్కేజీ యూకేజీ తరగతులను ప్రవేశపెట్టినందుకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలి ఏఏ పాఠశాలలను ఎంపిక చేస్తే బాగుంటుందని విద్యాశాఖ శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్చించారు. అందుకు సంబంధించి పాఠశాలల వివరాలను సేకరించారు. 202526 విద్యా సంవత్సరం నుండి పూర్వ ప్రాథమిక తరగతులు (ప్రీ ప్రైమరీ) విధానము అమలు కానుంది. జిల్లాకు 30 పాఠశాలలను ఎంపిక చేస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 90 పాఠశాలలను ఎంపిక చేసేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. సూర్యాపేట జిల్లాలో 30, నల్లగొండ జిల్లాలో 30, యాదాద్రి భువనగిరి జిల్లాలో 30 పాఠశాలలను గుర్తించారు. ప్రస్తుతము అంగన్వాడి కేంద్రాల్లో చదువుకునే చిన్నారులకు టీచర్లు విద్య నేర్పిస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్హతపై వారిని టీచర్లు గా నియమించారు. స్థానికులకు అవకాశం కల్పించారు. అంగన్వాడి కేంద్రాల్లో చదువుకున్న చిన్నారులు ఒకటవ తరగతి వయసుకు వచ్చేసరికి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వము ఆలోచన చేసి అంగన్వాడి కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కానున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించనున్నందున విద్యా వాలంటీర్లను కూడా నియమించేందుకు ప్రభుత్వము కసరత్తు చేస్తుంది. విద్యా వాలంటీర్లు ఇంటర్ పూర్తి చేయడంతో పాటు డిఈడి, టెట్ కూడా ఉత్తీర్ణై ఉంటారు. అర్హతలు ఉన్నవారు కావడంతో మంచి విద్యాబోధన చేస్తారు. అంతేకాకుండా విద్యాశాఖ నుండి కిట్లు కూడా ఇచ్చేందుకు విద్యాశాఖ నిర్ణయించింది. విద్యార్థులకు సదరు కిట్టులో బొమ్మలు పుస్తకాలు టైప్ బూట్లు తదితర వస్తువులు ఉంటాయి. ఉపాధ్యాయులకు ట్యాబ్స్ కూడా ఇవ్వనున్నారు. అంతేకాకుండా ఆట వస్తువులను కూడా అందుబాటులో ఉంచనున్నారు. విద్యార్థులు అన్ని రకాలుగా ఆకర్షితులు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎటు తిరిగి అంగన్వాడి కేంద్రాల్లో చదువు పూర్తి చేసుకున్న చిన్నారులు పూర్వ ప్రాథమిక తరగతుల్లో చేర్చేందుకే ప్రీ ప్రైమరీ విధానానికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1314 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. అన్నిచోట్ల అంగన్వాడి కేంద్రాలను నిర్వహిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక పాఠశాలలు, సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఏ ఏ పాఠశాలలు పూర్వ ప్రాథమిక తరగతుల నిర్వహణకు అనువుగా ఉంటాయో అధికారులు గుర్తించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 90 అంగన్వాడీ కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే బడిబాట, ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేస్తున్నారు. ఈ మేరకు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. అంగన్వాడి కేంద్రాలకు కూడా సొంత భవనాలను నిర్మిస్తున్నారు. సౌకర్యాలను కల్పిస్తున్నారు. దీంతో చిన్నారులంతా అంగన్వాడీల్లో చేరి పౌష్టికాహారాన్ని భుజించి చదువుకుంటున్నారు. ఈ కేంద్రాల నిర్వహణకు టీచర్లతో పాటు ఆయాలను కూడా నియమించారు. మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఇక వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభిస్తే అటు అంగన్వాడి కేంద్రాల్లో ఇటు ప్రాథమిక బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగి ప్రభుత్వ లక్ష ్యము అమలవుతుంది.

# కమ్మవారు సామాజికంగా ముందు ఉండాలి..

### సిడి రవికుమార్, మువ్వ అరుణ్



**హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 15:** కమ్మవారు సామాజికంగా ముందు ఉంటూ సంకటితంగా పనిచేయాలని మాజీ జెడ్పీ చైర్మన్ సిడి రవికుమార్, కమ్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మువ్వా అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం హాలియా లక్ష్మీ ృనరసింహ గార్డెన్స్ లో కమ్మ సంఘం హాలియా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొని మాట్లాడుతూ మనవారు కష్టపడే తత్వం కలిగి భూమిని నమ్ముకొని విన్నత్వ పంటలు సాగు చేయటంతో పాటు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పేర్కొన్నారు. సంఘం లోని పేదవారిని ఆదుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని ఒకరికొకరు పరస్పరం చేదోడు వాదోడుగా ఉండాలని సూచించారు. అనంతరం అనుముల నూతన మండల అధ్యక్షుడిగా రావిళ్ళ చెన్నయ్య, కార్యదర్శి లక్ష్మీ ృ నారాయణ, కోశాధికారిగా నారాయణరావు, పట్టణ అధ్యక్షులుగా కోటా శ్రీనివాసరావు, కార్యదర్శిగా కోటపాటి మధుబాబు, మరియు ఇతర కార్య వర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి పేలపూడి బాలకృష్ణ సభాధ్యక్షుడి గా వ్యవహరించగా కార్యక్రమంలో పెద్దలు చేకూరి హను మంతరావు, బండార్ ప్రసాద్, కోడే సతీష్ కుమార్, గోడపర్తి జానకి రామయ్య, పేలపోలు తిరుపతమ్మ, వెంకటరమణ చౌదరి, సాధినేని శ్రీనివాసరావు, చెరుకూరు సుబ్రహ్మణ్యం, మద్దుకూరి రాంబాబు, మేడిపల్లి మోహన్ రావు, ఉన్నంచిన వీరయ్య, రామకృష్ణ, రామ అవతారం, సూర్య నారాయణ, కూకట్ల రాము, ముసలయ్య, కిరణ్ కుమార్, రాజేంద్రప్రసాద్, శ్రీధర్, డోన్ మిక్, అనంతయ్య, వీర్రాజు, వెంకట్రామయ్య, పాల్గొన్నారు.




# ఇంటి పైనుండి కిందపడి వృద్ధుని మృతి

*రాజాపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన వృద్ధుడు చెన్నూరి పాండరీ (75) ప్రమాదవశాత్తు ఇంటి పైనుండి కిందపడి మృతి చెందాడు. పండరి భార్య శారద మంగళవారం రాజపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సోమవారం రాత్రి నిచ్చిన సాయంతో ఇంటి పైకి ఎక్కి పనిచేస్తున్న సమయంలో ప్రమాదవ శాత్తు పండరి జారి కింద పడటంతో తీవ్ర గాయాల పాలయ్యాడని, మెరుగైన చికిత్స కోసం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆయన మృతి చెందినట్లు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు రాజపేట ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సబ్ ఎడిటర్ గా నారాయణరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 15:*



పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక సబ్ ఎడిటర్ గా అనుమల మండలం శ్రీనాథపురం గ్రామానికి చెందిన కాలం నారాయణరెడ్డి ని పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పూలగం దామోదర్ రెడ్డిలు సోమవారం నియామకం చేశారు. సబ్ ఎడిటర్ గా కాళం నారాయణ రెడ్డి నియామకం పట్ల అనుముల మండల పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంచికంటి మధు, చెన్ను వెంకటరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి, ముడుసు ప్రకాశ్, మందా సైదులు రావు గౌతమ్, పాంపాటి అరవింద్ కుమార్, నెమలి వెంకటరెడ్డి, మేకల ఉమా రెడ్డి, పెనుగొండ సుబ్బారావు, మేగావత్ లోకనాథ్, కన్మంతరెడ్డి జైపాల్ రెడ్డి, మేకల వెంకటరెడ్డి, రాములు నాయక్, కుంచం హరివర్ధన్, చల్లా వెంకటరెడ్డి, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి కి, రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రీ పంపిణి

*చింతపల్లి,15ఏప్రిల్,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలంలోని 34 ప్రభుత్వ పాఠశాలకు మద్యాహ్న భోజన తయారీ కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన వంట సామాగ్రిని డీఈవో బొల్లారం భిక్షపతి ఆదేశాల మేరకు ఎంఈవో నీరుడు అంజయ్య చేతులమీదుగా మంగళవారం పాఠశాల సిబ్బందికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల హాజరుశాతం పెంచడానికి ప్రభుత్వం మద్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టిందన్నారు. అరకొర పాత్రలతోనే ఏజెన్సీ సిబ్బంది వంట చేస్తున్నారని, కొన్ని స్కూళ్లలో వంట పాత్రలు లేకపోవడంతో ఏజెన్సీకి చెందన మహిళలే సమకూర్చుకున్నారని, మద్యాహ్న భోజన ఏజెన్సీ మహిళల కష్టాలు తీర్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ప్రతి ఏజెన్సీకి అత్యంత నాణ్యతతో కూడిన స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు అందించిందని తెలిపారు. వారివెంట దూపాటి రమేష్, బాలకృష్ణరెడ్డి, బుచ్చిరాములు, షపీవుద్దీన్, వివిద పాఠశాలల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ల సేవలకు హ్యాట్సాఫ్ చెప్పిన రైతులు

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 15:*



హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట ఐకెపి సెంటర్ దగ్గర రైతులు ఆరబోసిన వరి ధాన్యం మంగళవారం సాయంత్రం అకాల వర్షం కారణంగా తడుస్తున్న ధాన్యాన్ని చూసి చలించి మానవత్వంతో ఆర్మీ జవాన్లు ఆ దారిలో వెళ్తూ వారి యొక్క వాహనాన్ని ఆపి మరీ రైతులకు వరి ధాన్యం తడవకుండా పట్టాలు కప్పి సహాయ సహకారాలు అందించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశ సేవ చేయడమే కాదు, రైతుల గోస తీర్చే దేవుళ్ళు అంటూ ఆనందం వ్యక్తం చేశారు.

# అంగన్వాడీలో పోషకాహారంపై అవగాహన

*చండూరు రూరల్,15ఏప్రిల్,ప్రభాతవార్త:*



చండూరు మండలంలోగల బోడంగిపర్తి, తాస్కానిగూడెంలలో అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, రక్తహీనత, వెయ్యిరోజుల ప్రాముఖ్యత గురించి మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ వివరించారు. పోషణ్ పక్షం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోలిక్ యాసిడ్, ఐరన్ మాత్రలు వాడాలని, నెలకు ఒకసారి ఆరోగ్య తనిఖీలు, వ్యాక్సినేషన్, పోషణ , ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు .ప్రసవానికి ముందు తరువాత తీసుకోవాల్సి జాగ్రత్తలు, బాలింతలకోసం ఆహారంలో ఐరన్ ,ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలని, శిశువుకు తల్లిపాలు ఇవ్వడంగురించి అవగాహన కల్పించారు. శిశు సంరక్షణ పద్ధతులు వివరించి, మానసిక విశ్రాంతి తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉన్న మహిళలు ఐరన్ ఎక్కువగా ఉండే పాలక్ కందా, జొన్న, గోదుమ ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. రెగ్యులర్‌గా హెల్త్ చెకప్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు షబానా, వనజాత, శోభ, ఏఎన్ఎంలు శ్రీలత, గ్రామపంచాయతీ కార్యదర్శులు వెంకటేశం, వివోఏలు సులోచన, వివో అధ్యక్షురాలు పుష్పలత, వివికె లింగయ్య, ఆశావర్కర్లు అలివేలు, గర్భిణీ స్త్రీలు, తల్లులు, చిన్నపిల్లలు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని అత్మహత్య

*మిర్యాలగూడ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండల పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఓ వ్యక్తి అత్మహత్య చేసుకున్న ఘటనచోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి (35) చెట్టుకు టవల్‌తో ఉరి వేసకొని అత్మహత్యకు పాల్పడ్డాడు. పశువుల కాపరి గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అత్మహత్యకు పాల్పడిన వ్యక్తి సుమారు మూడు రోజుల క్రితం అత్మహత్య చేసుకున్నారని తెలిపారు. మృతుని జేబులోసికింద్రాబాద్ నుండి కర్ణాటక రాష్ట్రంలోని సేరామ్‌కు వెళ్లేందుకు ఈనెల 12న టిక్కెట్ దొరికిందని, అ చూకి తెలిసిన వారు మిర్యాలగూడ రూరల్ పోలీసులకు(సెల్‌నెంబర్లు 8712670189, 8712670151)కు సమాచారం ఇవ్వాలని మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య కోరారు. మృతదేహాన్ని ఏరియా అసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వాగులో పడి వ్యక్తి మృతి

### వాగులో పడి చనిపోయిన నాగయ్య




**గరిడేపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సర్వారం శివారులో ఉన్న వేములూరి వాగులో ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి పడి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం హుజూర్నగర్ మండలం లింగగిరి గ్రామానికి చెందిన భీమిశెట్టి నాగయ్య (55) మన వ్యక్తి కొన్ని సంవత్సరాలుగా ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు. నాగయ్య మంగళవారం తన పొలం వద్దకు వెళ్లి అక్కడ పక్కన కొంత దూరంలో ఉన్న వేములూరు వాగు లో స్నానం చేసేందుకు వెళ్లగా అదే సమయంలో ఫిట్స్ రావడంతో ప్రమాదవశాత్తు నీటిలో పడి మునిగి చనిపోయినట్లు తెలిపారు. దాగే కుమారుడు నరేందర్ ప్రియాది మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ వై లక్ష్మీ నరసయ్య తెలిపారు. చనిపోయిన నాగయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

# జానాపై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

### : రాజా రమేష్ యాదవ్

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 15:*



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో నీతి నిజాయితీ నైతిక విలువలతో రాజకీయాలు సాగించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా బాధాకరం అని మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన వ్యూహాలతో కుందూరు జానారెడ్డి గతంలో పార్టీని విడిచి వెళ్లిన వారిని సైతం కాంగ్రెస్ లోకి తీసుకువచ్చి వారిని కూడా గెలిపించిన ఘనత జానారెడ్డిది అన్నారు. 2018 లో గెలిచి ఆ తర్వాత బిజెపిలోకి వెళ్లి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నేతలను పార్టీని దూషించినప్పటికీ తిరిగి 2023 కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ప్రయత్నాలు చేసిందే జానా రెడ్డి కదా ఆ విషయాన్ని మీడియాకు ఎందుకు చెప్పడం లేదన్నారు.

# ఈదురు గాలులకు దెబ్బతిన్న పండ్లతోటలు



నడిగూడెం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండలంలో వచ్చిన ఈదురు గాలులకు అకాల వర్షాలకు పండ్ల తోటల రైతులు తీవ్రంగా దెబ్బ తిన్నారు. ప్రధానంగా మామిడి తోటలు దెబ్బతిన్నాయి. మామిడి చెట్లు నేలకొరిగి మామిడికాయలు నేలరాలాయి. తెల్లబెల్లి గ్రామంలో భారీ ఎత్తున మామిడి తోటలకు నష్టం వాటిల్లింది. రామాపురం, ఈకే పేట, రామచంద్రపురం, సిరిపురం, వల్లపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, కరివిరాల, చెన్నకేశవపురం గ్రామాలలో మామిడి తోటలు దెబ్బతిన్నాయి. పూత పూయడము ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందారు. తెగుళ్ళ బారిన పండ్ల తోటలో పడడంతో నివారణ చర్యలు చేపట్టారు. ఇప్పుడిప్పుడే మామిడికాయలు కాస్తున్న సమయంలో ఈదురు గాలులు అకాల వర్షం రావడంతో జరిగిన నష్టానికి రైతులు బోరును విలపిస్తున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా చూడని పరిస్థితి నెలకొంది. ఉద్యానవన శాఖ అధికారులు దెబ్బతిన్న పండ్ల తోటలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం మంజూరుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మామిడి తోటలను కాంట్రాక్టు తీసుకున్న రైతులు కోలుకోని పరిస్థితి ఏర్పడింది. ఆరుగాలం కష్టించి పండించగా ఒక్కసారిగా వచ్చిన ఈదురు గాలులకు పడిన శ్రమ అంతా వృధా అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న మామిడికాయలను మార్కెట్లో కొనుగోలు చేయటం కష్టమే. దీంతో రైతులు ఏమి చేయాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. రైతులకు నష్టపరిహారము చెల్లించాలని తెల్లబెల్లి మాజీ ఎంపీటీసీ నలమాద నారాయణరావు కోరారు. అదేవిధంగా వరి పైర్లు కూడా నేలకొరిగాయి. కోతకొచ్చిన సమయానికి అకాల వర్షం ఈదురు గాలులు రావడంతో ఆయా గ్రామాల్లో వరిపైర్లు నేలకొరకడంతో రైతులు బోరుమంటున్నారు. దిగుబడి తగ్గి గిట్టుబాటు ధర లభించక పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలు కాక తప్పదని రైతులు ఆపోతున్నారు.

# హరిజనవాడలో "బడిబాట"




కోదాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: పట్టణంలో పీఎం శ్రీ జడ్పీ బాయ్స్ హై స్కూల్ బడిబాట కార్యక్రమాన్ని పట్టణంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాల యందు మంగళవారం నిర్వహించినారు. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ .ప్రభుత్వ బడిలో కల్పిస్తున్న సౌకర్యాలు ఉచిత పుస్తకాలు, ఉచితంగా నోట్ బుక్స్, రెండు జతల దుస్తులు, మధ్యాహ్నం పూట భోజనం, ఉదయం పూట వలహారం ,రాగి జావ గురించి వివరించినారు. హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను కలిసి 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను తమ హైస్కూల్లో చేర్పించాలని కోరారు. హరిజనవాడలో ఇంటి ఇంటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి, తమ పాఠశాలలో సైన్స్ ల్యాబ్, లైబ్రరీ విశాలమైనతరగతి గదులు, క్రీడామైదానం, స్వచ్ఛమైన తాగునీరు సౌకర్యం, అర్హత అనుభవం అంకితభావం గల ఉపాధ్యాయుల చేత డిజిటల్, ఏఐ కృత్రిమ మేధా సంపత్తి అనుసంధానంతో బోధన జరుగుతున్నదని, తెలుగు, ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశాలు జరుగుతున్నాయని తెలియజేసినారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. సర్కారు బడి పిలుస్తోంది.. రా... కదలిరా.. పాఠశాలలో ఉన్న సౌకర్యాలు కల్పిస్తున్న మౌలిక వసతులు గురించి తెలియజేస్తూ ఫ్లెక్సీ, కరపత్రం తో ఉపాధ్యాయులు 2025 26 విద్యా సంవత్సరం బడిలో పిల్లలను చేర్పించడం గురించి ముందస్తుగానే ప్రచారం మొదలుపెట్టి అడ్మిషన్లు పెంచడంపై దృష్టి పెట్టినారు. బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యా యులు డి. మార్కండేయ, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిగురుపాటి శ్రీనివాస రావు, పాఠశాల ఉపాధ్యాయులు, ఎల్ .దేవ రాజు, ఎస్ కె. కాజా మియా, కె .రామకృష్ణ, బడుగుల సైదులు, ఈ. శ్రీలత, టి .సైదిరెడ్డి, వై. సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

నడిగూడెం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దున్నా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణకై చేసిన 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం వర్గీకరణ అమలకు నిర్ణయం తీసుకుందన్నారు. 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టులో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన వెంటనే రాష్ట్ర అసెంబ్లీలో దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీలో మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ల వర్గీకరణ అమలు కార్యరూపం దాల్చేందుకు జస్టిస్ షెమీమ్ అక్తర్ తో ఏక సభ్య కమిషన్ వేసి, కమిషన్ కు రాష్ట్రమంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ని చైర్మన్ గా నియమించడంతో మంత్రి ఉత్తమ్ ప్రత్యేక చొరవ తీసుకొని కమిషన్ నివేదికను త్వరగా పూర్తి చేసుకొని అసెంబ్లీలో మార్చి 18న వర్గీకరణ బిల్లును ఆమోదించి, నెలరోజుల లోపే గవర్నర్ ఆమోదం పొంది వెంటనే ఆమోదించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కమిషన్ చైర్మన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి మండలి సభ్యులకు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మహనీయుడు, ప్రపంచ మేధావి, సమసమాజ స్థాపకుడు,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టినరోజు అయిన ఏప్రిల్ 14న వర్గీకరణ అమలుకు తెలంగాణ రాష్ట్రంలో నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం మని ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని, సామాజిక న్యాయంలో భాగమే ఎస్సీల ఎబిసి వర్గీకరణ అని, ఇది ఎవరికి వ్యతిరేకం కాదని సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలని మాల సోదరులను కోరారు.




# ఇచ్చిన హామీలు అమలు చేయాలి




నడిగూడెం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఎన్నికల సందర్భంగా దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వి హెచ్ పి ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు కర్ల విజయ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు నూకపంగు గురవయ్య అధ్యక్షతన నిర్వహించిన విహెచ్పిఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ నెల 19న జరిగే రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలోపు దివ్యాంగులకు పెంచిన పెన్షన్లు అమలుకు ప్రకటన చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్ సమావేశానికి దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి రావి స్నేహలత, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోషె, విహెచ్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తూము వెంకటేశ్వర్లు, వి హెచ్ పి ఎస్ నాయకులు షేక్ అనీష్,కొలపూడి ప్రతిమ, ఎమ్మార్పీఎస్ నాయకులు సంపతి లక్ష్మీ నారాయణ, సంపతి వీరబాబు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ.



నడిగూడెం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినోత్సవం రోజున రాష్ట్రంలో ఎస్సీల ఏబీసీ డి వర్గీకరణ అమలు కావటం మాదిగలకు శుభదినం అని ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంపతి లక్ష్మీ నారాయణ అన్నారు. మండలంలోని వేణుగోపాలపురంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. పోరాట ఫలితంగా వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన హామీ నిలుపుకుంది అన్నారు.కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొలుగూరి సైదులు,ఎంఎస్పి మిట్టగనుపుల మోషె, ఎంఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ పందిటి నవీన్ కుమార్, విహెచ్పిఎస్ రాష్ట్ర మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి రావి స్నేహలత,ఎమ్మార్పీఎస్ నాయకులు సంపతి వీరబాబు, సంపతి రామకృష్ణ , బొమ్మల సైదులు, మొలుగూరి నాగయ్య,సంపతి పిచ్చయ్య, గ్రామ పెద్దలు ఏకో నారాయణ ఇంకా,వెల్పుల సోమయ్య,పోటు ప్రసాద్ రావు,కొల్లు పాపారావు, ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ఎఫ్, విహెచ్పిఎస్, ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశీలించిన ప్రత్యేక అధికారి శిరీష



మునగాల ఏప్రిల్ 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని నరసింహులగూడెం లో ఉపాధి హామీ పథకం క్రింద వ్యవసాయ బావులకు వెళ్ళేరోడ్ నిర్మాణం పనులను మండల ప్రత్యేక అధికారి శిరీష పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పని ప్రదేశం లో కూలీల హాజరు నమోదు పట్టిని పరిశీలించినట్లు తెలిపారు. నర్సరీ నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలన్నారు. అనంతరం రేపాల గ్రామ పంచాయతీ లో నర్సరీ నిర్వహణ పరిశీలించి కాలి బ్యాగ్ లలో విత్తనాలు పెట్టాలని ఆదేశించారు.పని ప్రదేశం నందు వాటర్ సదుపాయం కల్పించాలనిపంచాయతీ కార్యదర్శి లకు సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఏపీఓ శైలజ కార్యదర్శులు బ్రహ్మ రెడ్డిఫీల్డ్ అసిస్టెంట్లు కళ్యాణి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## అందని వేతనాలతో అవస్థలు

నడిగూడెం, ఏప్రిల్ 15, ప్రభాత వార్త: తహసిల్దార్ కార్యాలయాల్లో పనిచేసే ధరణి ఆపరేటర్లకు సంవత్సర కాలంగా వేతనాల కోసం ఎదురుచూస్తున్నామని అంటున్నారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు మరోవైపు కూరగాయల ధరలు నింగి నంటాయి. నెలవారీగా వేతనాలు వస్తేనే కుటుంబాలు గడవడం కష్టంగా తయారయింది. ఈ క్రమంలో వేతనాలు సంవత్సర కాలంగా బకాయి పడడం తో కుటుంబాలు గడవక ధరణి ఆపరేటర్లు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో 23 తాసిల్దార్ కార్యాలయాలు ఉన్నాయి. ఒక్కొక్క కార్యాలయంలో ఒక ఆపరేటరు ఉన్నారు. నెలకు వారికి 11, 900 రూపాయలు వేతనము చెల్లిస్తున్నారు.ఏడాదిగా అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే వేతనాలను మంజూరు చేయాలని ఆపరేటర్లు కోరుతున్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

మునగాల ఏప్రిల్ 15 ప్రభాతవార్త: పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పూల మొక్కలు నాటడం జరిగింది. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచే బాధ్యత తీసుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారం అన్నారు. వాతావరణ కాలుష్యం పారదలదంతో పాటు స్వచ్ఛమైన గాలితో మానవ మనుగడకు ఆధారంగా మారేటువంటి మొక్కలు వనం లాగా పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోబూర. సైదయ్య గౌడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనాధలను ఆదుకోవడం అభినందనీయం



మునగాల ఏప్రిల్ 15 ప్రభాతవార్త: అనాధలను ఆదుకోవడం అభినందనీయమని పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్ యస్ రావు అన్నారు. ముకుందాపురం అనాధాశ్రమంలో పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఫౌండేషన్ సభ్యులు హైద్రాబాద్ వాసి మిట్టపల్లి వెంకటేశ్వర్లు సహకారం తో వృద్ధులకు అల్పాహారం,అరటిపండ్లు పంపిణీ చేశారు. యస్ యస్ రావు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు వృద్ధులకు ఆదుకునే విధంగా ఆర్థిక సహాయం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మిట్టపల్లి నరసింహారావు కాంతామణి దంపతులు,ఆశ్రమ సిబ్బంది జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.




# సమస్యలు తెలుసుకునేందుకు గ్రామాలను సందర్శించాలి

## జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

*భువనగిరి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త ;*

ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి తాగునీటి సమస్య, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోవు మే , జూన్ మాసాలు వేసవి సీజన్ దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం గ్రామాలలో ప్రజలతో సమీక్షి ంచాలని అన్నారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని,అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వెల్స్ ను, హైర్ బోర్ వేల్ ను ముందుగానే ఆల్టర్నేట్ ఏర్పాటు చేసుకొని అవసరాన్ని బట్టి బోర్లు వేసి మోటర్లు ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీ , గ్రామ పంచాయతీ ద్వారా నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ముందు ముందు ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష:ఇందిరమ్మ ఇండ్ల గురించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షి ంచి మాట్లాడుతూ పూరి గుడిసె , పై కప్పు సరిగ్గా లేని అర్హులైన నిరు పేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించించారు. ఎటువంటి పైరవీలకు తావు లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్వహించాలని ఎల్1,ఎల్2,ఎల్3 జాబితాలోని కుటుంబ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అర్హులైన నిరు పేదలకు మాత్రమే



ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు. అప్లై చేసుకున్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో లోతుగా పరిశీలించాలన్నారు. అట్టి లబ్ధిదారుల జాబితా కమిటీ ఆమోదం తదుపరి సంబంధిత స్పెషల్ ఆఫీసర్ వెరిఫికేషన్ చేసి ఆలేరు, భువనగిరి శాసన సభ్యుల సమక్షంలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను సంబంధిత ఇంచార్జీ శాఖ మంత్రి అనుమతితో అందజేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రెవెన్యూ అధికారులందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం,.అనంతరం సంబంధిత తాసిల్దార్లతో పెండింగ్ ఉన్న రేషన్ కార్డులు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ వంటివి మీసేవ ద్వారా వచ్చినవి ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా దరఖాస్తుదారులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసిన ప్రతి లబ్ధిదారులు సంబంధిత ఎంపీడీవో, మున్సిపాలిటీ లలో దరఖాస్తులు అందజేయాలని, దరఖాస్తు లేని లబ్ధిదారునికి సంబంధిత అధికారులు ఫోన్ చేసి దరఖాస్తు సమర్పించాలని లేనిచో రాయితీ వర్తింపజేయని సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, భువనగిరి చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి ,శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, ఆర్ బ్ల్యూఎస్ మిషన్ భగీరథ ఈ.ఈ కరుణాకర్ , జిల్లాలోని తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీ ఓలు, హౌసింగ్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ మెంబర్ గా డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు నియామకం పట్ల హర్షం

*మోత్కూర్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ గా డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు,నియమించడం పట్ల తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటి మచ్చ గిరి, హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మోత్కూర్ లో పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు చట్ట కమిషనర్ గా పనిచేసే ప్రత్యేక ముద్ర వేసుకున్న వర్రె వెంకటేశ్వర్లు, తెలంగాణ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీమెంబర్ సమర్థంగా విధులు నిర్వహించి వన్నె తెస్తారని ఆయన ఆకాంక్షి ంచారు. సమాచార హక్కు చైతన్య సమితి ప్రతినిధులు కందుల విక్రాంతు, దొంతజు అశోక్, కోమటి జనార్ధన్, అజయ్, సందీప్, రాజు అనిల్ తదితరులు హర్ష వ్యక్తం చేశారు.

# సోషల్ మీడియా సైనికులే కాంగ్రెస్ పార్టీకి బలం

## భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త*


:కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడానికి ముఖ్య కారకులు సోషల్ మీడియా సైనికులే అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు, మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా సైనికులతో సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజాపాలన అందిస్తుందనీ సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, 500 కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యువకులకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసంలాంటి పలు రకాల పథకాలను ప్రవేశపెట్టి ప్రజల కోసం పనిచేస్తుందనీ వీటన్నిటి గురించి ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో విసృతంగా ప్రచారం చెయ్యాలని సూచించారు, ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా పార్టీ నాయకత్వాన్ని బలపరచాలని



అన్నారు, కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని, కష్టపడి పనిచేసిన కార్యకర్తకు ఖచ్చితంగా సరైన సమయంలో సరైన పదవులు, సముచితమైన గౌరవం ఇస్తుందని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష ్యంగా కంకణబబద్దులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలు నియోజకవర్గాల నుండి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*బీబీనగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త;*



మండలంలోని చిన్న రావుల పల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మధ్యాహ్నం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించనున్నట్లు చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పొందాలని తెలిపారు. రైతులు నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని పేర్కొన్నారు. అనంతరం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఏపీఎం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బెంచీలు బీరువాల బహుకరణ

*భువనగిరి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*



మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కుర్చీలను బెంచిలను విరాళంగా అందజేశారు .వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ అధ్యక్షతన కొనసాగిన ఈ కార్యక్రమంలో పాఠశాలకు కుర్చీలు ,బీరువాల పంపిణీ తో పాటు అయ్యప్ప స్వామి ఆలయానికి ముందు స్వాగత బోర్డును ఏర్పాటు చేశారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో నిరుపేదలకు బట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో గత కొంతకాలంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో



చేపడుతున్న కార్యక్రమాలు హర్షణీయమని కొనియాడారు. .ఈ కార్యక్రమంలో భువనగిరి వాసవి క్లబ్ అధ్యక్షులు బెజ్జాల మహేష్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కోశాధికారి జంగాల హనుమంతరావు, జోన్ చైర్మన్ ఆకుల రమేష్, రీజనల్ చైర్మన్ తాటిపల్లి రవీందర్, రీజనల్ సెక్రెటరీ గార్లపాటి నాగరాజు, రీసన్ ఎక్స్టెన్షన్ చైర్మన్ చిన్న సాయి, ప్రోగ్రాం చైర్మన్ పాలకుర్తి వేణుమాధవ్, పూర్వ వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల ఋషికేష్, పసునూరి మనోహర్, మార్త వెంకటేశం, నూనె వెంకటేశ్వర్లు, చందా మహేందర్, బొలిశెట్టి లక్షీ ్మ నరసయ్య, మంచి కంటి రవికుమార్, చీకటిమల్ల రాములు, వాస నర్సింగ్ రావు, కుడిత్యాల నవీన్ కుమార్, బిజ్జాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ల సురేష్ దళిత రత్న అవార్డు

*ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 15ప్రభాతవార్త:*

మహనీయుల జయంతి ఉత్సవాలలో భాగంగా దళిత రత్న అవార్డు అందుకున్న బిఎస్పి ఆలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి కూరెళ్ల సురేష్ కు దళిత రత్న అవార్డు దక్కింది. హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలలో భాగంగా ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుకల రాజు మాదిగ, హక్కుల దండోరా ప్రెసిడెంట్ జున్ను కనకరాజు మాదిగ, తెలంగాణ స్టేట్ ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ మేడి పాపయ్య మాదిగ, హక్కుల దండోరా తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ బట్టు రామకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో దళితుల్లో అట్టడుగు వర్గాలకు అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రటించినట్లు తెలుపుతూ వారి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు తన యొక్క భాద్యతను మరింత పెంచిందన్నారు. ఈ దళిత రత్న అవార్డు ఎంతో ప్రాధాన్యం అని, ఇకపై దళితుల్లో అత్యంత వెనుకబడ్డ కులాల హక్కులకోసం నిరంతరం కృషిచేస్తానని తెలిపారు. ఈ అవార్డు ఇవ్వడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# భూ భారతి చట్టం.. రైతులకు న్యాయం

## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్

## ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

కాంగ్రెస్ సర్కార్ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి తో రైతులకు న్యాయం జరుగుతుందని ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. భూ భారతి ప్రారంభోత్సవంలో భాగంగా వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ హాజరై ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ.. ధరణి చట్టం కారణంగా పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, వందల ఎకరాల భూ కబ్జాలు, అక్రమ దందాలు చేసి అమాయకపు ప్రజలను పిండి పిప్పి చేసిన చరిత్ర బి ఆర్ ఎస్ మూట కట్టుకుందని ఆరోపించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని వారికి ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు భగవాన్ రెడ్డి, టిపిసిసి సభ్యులు రామిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూర్యనారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు చంద్రాకర్ రెడ్డి, ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుమార్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సుమన్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కోటి, యూత్ మండల అధ్యక్షులు వెంకటేష్,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రజతోత్సవం కోసం దేశం ఎదురుచూస్తోంది

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ కోసం యావత్ దేశం ఎదురుచూస్తున్నదని మాజీ కో అప్షన్ సభ్యులు మహమ్మద్ జహీర్ పాషా అన్నారు. ఈ మహాసభకు మండలంలోని పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జహీర్ మాట్లాడుతూ.. ఎలాంటి హింసకు తావులేకుండా రాజ్యాంగబద్ధంగా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌ది అని, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తదనంతరం సీఎంగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ నిర్మాణాత్మక పాలన కొనసాగిస్తే.. 16 నెలలుగా రేవంత్‌రెడ్డి దుర్మార్గపు,



రాక్షస పాలన నడుస్తున్నదని మండిపడ్డారు. చైనాలోని గోబి ఎడారి తర్వాత పదేండ్ల కాలంలో కోట్లాది మొక్కలు నాటిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అయితే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రాతో ఇండ్లు కూల్చడమే కాకుండా హెచ్‌సీయూలో చెట్లను తొలగిస్తూ అరాచక పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో తాగు, సాగు నీటికి కొరత లేదని, అనేక రంగాల్లో నిరక్ష్యాన్లికి గురైన తెలంగాణను అభివృద్ధి చేశారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చి పాత సమస్యలను సృష్టిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 15 మాసాల్లోనే అభాసుపాలైన ఏకైక పార్టీ కాంగ్రెస్

## తొందరగా ప్రజల చేత ఛీ కొట్టించుకుంది.

## 10 ఏండ్లల్లో కేసీఆర్ బ్రహ్మండమైన పాలన అందించారు...

## రాష్ట్ర అభివృద్ధిపై తపనా నాయకుడు కేసీఆర్..

## 27న జరగబోయే సభ చరిత్రలో నిలుస్తుంది.

## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్...

ప్రభాత వార్త ఎల్కతుర్తి,

ఆధికారంలోకి వచ్చిన 15 నెలల్లో పాలనాపరంగా అభాసుపాలైన ఏకైక ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఎంపీ, ప్రణాళిక సంఘం మాజీఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్స బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్‌కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాసభా ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న సభావేదికను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఉచిత హామీలతో అమల్లోకి వచ్చిన కాంగ్రెస్‌వాటిని నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. బహుషా ఏ ప్రభుత్వం కూడా ఇంత తొందరగా ప్రజల చేత ఛీ కొట్టించుకున్న సందర్భాలు లేవని చెప్పారు. కాంగ్రెస్‌కూడా ఇంత ప్రజా వ్యతిరేకత వస్తదని ఊహించి ఉండకపోవచ్చన్నారు. బీఆర్ఎ ఎస్ అధినేత కేసీఆర్ గత 10 ఏండ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధితో బ్రహ్మండమైపరిపాలన అందించారని పేర్కొన్నారు. ఆనాడు ఉద్యమ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ పోరాడన్నారు. నాడు తెలంగాసాధిస్తామని చెప్పి సాధించిన ఏకైపార్టీ గులాబా జెండా అన్నారు. తెలంగాణ వెనకబడి ఉన్న ప్రాంతమన్న అభిప్రాయం ఉండేదని, కానీ పాలక పగ్గాలు చేపట్టిన కేసీఆర్ అభివృద్ధిచేసుకోవచ్చని చేసి రుజువు చేశారని కొనియాడారు. దురదృష్టవశాత్తు పార్టీలు గెలుస్తాయి. ఓడుతాయని, కానీ ప్రజలకు మంచి చేస్తేనే ఎవరినైనా గుర్తు పెట్టుపెట్టుకుంటారనివివరించారు. ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమంపై కేసీఆర్కు ఉన్న తపన మరే నాయకునికి, పార్టీకి ఉండదని స్పష్టం చేశారు. 25 ఏండ్లు నిండిన పార్టీగా బీఆర్ఎస్ నేడు రజతోత్సవేడుకలకు సిద్ధమైందని, 27న జరగబోయే బహిరంగ సభకు ప్రజల నుంచి స్పందన చాలా బాగుందన్నారు. స్వచ్ఛందంగా సభకు తరలివచ్చేందుకు ప్రజలు ఉత్సాహం.చూపుతున్నట్లు తెలిపారు. అలాగే ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లు దాదాపుగా పూర్తి కావస్తున్నాయని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యేవొడితెల సతీశ్ కుమార్ చెప్పారు. సభా వేదికను కేసీఆర్ సూచనల మేరకు 500 మంది ప్రతినిధులు కూర్చునేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. సభా ప్రాంగణం, పార్కింగ్ కోసంఇప్పటికే 1200 ఎకరాలు సేకరించాం. వరంగల్ సిద్దిపేట కరీంనగరల నుంచి వచ్చే వాహనాలకు ఆయా రూట్లలో పార్కింగ్ స్థలాలను గుర్తించాం. ఆయా ప్రాంతానాయకులు వచ్చి ముందుగానే పార్కింగ్ స్థలాలను చూసుకుని వెళ్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సైతం చర్యలు తీసుకుంటున్నట్లు సతీకుమార్ తెలిపారు.



# భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

పర్వతగిరి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారం గ్రామంలో 489 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ఇదే గ్రామానికి చెందిన మేరుగు రాంబాబుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, పర్వతగిరి తహసీల్దార్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నారం షరీఫ్ గ్రామంలో దర్గాబావికి జనరేటర్‌కు వెళ్లే బాటను ఆక్రమించి గోడ కట్టిన మేరుగు రాంబాబుపై పూర్తిస్థాయిలో విచారణ రిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్నారం గ్రామ ప్రాముఖ్య యాత్ర స్థలం కనుక ప్రతి రోజున వేలాది మంది భక్తులు వచ్చి వెళుతుంటారు. అన్నారం గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై స్థానిక అధికారులకు



గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లనే అన్నారం గ్రామంలో ప్రభుత్వ భూమి అక్రమానికి గురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై వరంగల్ జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించినట్లయితే వాస్తవాలు బయటికి వస్తాయని వారు వరంగల్ జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు.

# ముల్కనూర్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

భీమదేవరపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



ముల్కనూర్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. మంగళవారం రోజున ఎన్సిఆర్సి లో హనుమకొండ జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి అనుమకొండ జిల్లా పవర్ సర్పనాల శాఖ జిల్లా మేనేజర్ మహేందర్ సంయుక్తంగా వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనం తరం ఎం సి ఆర్ సి కి భూ సంబంధించిన రైస్ మిల్, కాటన్ జిన్నింగ్ మిల్లును సందర్శించారు. ఎన్.సి.ఆర్.సి మేనేజర్ రామ్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంఘం నిర్వహణ గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కడారి ఆదాం హనుమకొండ జిల్లా సహకార శాఖ భీమిదేవులపల్లి మండల నోడల్ ఆఫీసర్ రవీందర్ సంఘం కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# సిల్వర్ జూబ్లీ జరుపుకున్న స్నేహితులు

భీమదేవరపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో చిన్ననాటి స్నేహితులు సిల్వర్ జూబ్లీ జరుపుకున్నారు. సోమవారం రోజున ముల్కనూర్ లో199899 విద్యా సంవత్సరంలో ముల్కనూర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఆనాడు విద్యను బోధించిన ఉపాధ్యాయులను పాదాభివందనం చేసి మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కలిసి చదువుకున్న రోజులను గుర్తు చేసుకుని స్నేహితులు ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులైన సుదర్శన్ రెడ్డి ,ఆంజనేయులు, కృష్ణమూర్తి ,నాగేశ్వర్ ,రాజన్న, చంద్రయ్య, మహిపాల్, పాల్గొన్నారు.

# క్రాప్ ఇన్సూరెన్స్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ములుగు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** క్రాప్ ఇన్సూరెన్స్ చేసి పంట నష్ట పోయిన రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ తెలిపారు.ములుగు జిల్లాలో గత వారం రోజుల నుండి కురుస్తున్నటు వంటి వడగళ్ల వాన వల్ల పంట నష్టపోయినటువంటి రైతు సోదరులు పంట రుణం తీసుకున్న ప్పుడు కానీ లేదా తరువాత కానీ క్రాప్ ఇన్సూరెన్స్ చేసినట్లయితే వారు వెంటనే సంబంధిత బ్యాంకులో కానీ లేదా మీరు ఇన్సూరెన్స్ చేసినటువంటి కంపెనీ వారికి తెలియ జేసినట్లయితే సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్ళు తమ పంట పొలాలను పరిశీలించి నష్టపోయినటువంటి రైతు సోదరులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి నష్టపరిహారంతో పాటుగా ఇన్సూరెన్స్ కూడా వచ్చే అవకాశం ఉన్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి విషయాన్ని జిల్లాలోని రైతు సోదరులు గమనించి సదరు ఇన్సూరెన్స్ కంపెనీ లను సంప్రదించవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలు ఆర్థికంగా అభివృద్ధికి డైయిరీల ఏర్పాటు

**ముల్కనూరు డైయిరి తరహా నియోజకవర్గంలోని రెండు ప్రాంతాల్లో ఏర్పాటుకు కృషి**

**అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి**

**బల్దియా పరిధిలోని 16, 17 డివిజన్లో ఎస్ టి పి ల ఏర్పాటుకు వెంటనే స్థల సేకరణ చేయండి**

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి**

**నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాఖడేలతో కలసి పరకాల నియోజకవర్గం లో అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించిన ఎమ్మెల్యే**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ముఖ్యమంత్రి ఆలోచన మేరకు గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలను పారిశ్రామికవేత్తలుగా కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా డైయిరీలు ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారం జిడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడేలతో కలసి సంబంధిత శాఖల అధికారులతో పాల డైయిరి ఏర్పాటు, మార్కెటింగ్, కుట్టు మిషన్ల కేంద్రం ఏర్పాటు, పరకాల నియోజకవర్గం లోని బల్దియా పరిధిలో గల 15, 16 ,17 డివిజన్లో అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షి ంచి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంత మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించుటకు గాను ముల్కనూరు డైయిరీ తరహా డైయిరీలను పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలంలోని వంచనగిరి గ్రామంలో దామెర మాండలంలో ఏర్పాటు చేస్తున్నట్లు, అందుకు అనువైన స్థలాన్ని కూడా గుర్తించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత మహిళా సంఘాలు పాలను ఉత్పత్తి చేసి సేకరించి, పట్టణ ప్రాంత మహిళా సంఘాలు మార్కెటింగ్ చేసి విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమర్థవంతంగా మార్కెటింగ్ నిర్వహించుటకు గాను ముందుగా హనుమకొండ , వరంగల్ నగరాల్లోని నాలుగు వార్డుల చొప్పున ప్రతి వార్డులో 35 గృహాలకు ప్రణాళికాబద్ధంగా ఇంటింటి సర్వే నిర్వహించి నాలుగు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. బల్దియా పరిధిలోని ధర్మారం, గొర్రెకుంట, గాడిపల్లి ప్రాంతాల్లో బల్దియా ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు త్వరితంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కేంద్రాల ద్వారా టైలరింగ్ మగ్గం టై అండ్ డై, బ్యూటిషన్ కోర్సులను నేర్చుకునే విధంగా మహిళలను అవగాహన కల్పించి ఆర్థికంగా ఎదిగేలా సహకరించాలన్నారు.సంగ్నె, గీసుకొండ మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న నైపుణ్య అభివృద్ధి కేంద్రాల్లో మహిళలు శిక్షణ పొందడం ద్వారా వివిధ ఉపాధి అవకాశాల గురించి తెలుసుకోవడంతోపాటు ఆర్థిక పురోగతిని సాధించవచ్చని అన్నారు.పరకాల నియోజకవర్గం బల్దియా పరిధిలోని 15, 16, 17 డివిజన్లో మున్సిపల్ సాధారణ నిధులు, 15వ ఫైనాన్స్ గ్రాంట్స్, ఎస్ ఎఫ్ సి నిధుల క్రింద చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని ఈ సందర్భంగా డివిజన్ల వారీగా శాసనసభ్యులు సమీక్షించారు. 672 లక్షల 49 వేల రూపాయల వ్యయంతో 21 అభివృద్ధి పనులను దీపాలపరమైన అనుమతులు మంజూరు కాగా, అందులో కొన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వివిధ పురోగ దశలో ఉన్నాయని, ఇంకను టెండర్ కానీ 9 పనులను వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు లీకేజీలను అరికడుతూ చివరి ఇంటి వరకు మంచినీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు.ఏదైనా కారణాలవల్ల నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ఆయా డివిజన్లో బోర్ల ఫ్లషింగ్, ఓపెన్ బావిలకు మూతలు వేయాలన్నారు. పారిశుద్ధం బ్లీచింగ్ ఫాగింగ్ వీధి దీపాల నిర్వహణ ఎలాంటి ఫిర్యాదులు రాకుండా సక్రమంగా జరిగేలా నిత్యం పర్యవేక్షి ంచాలని ఆదేశించారు.విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ తదితరుల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జంక్షన్ల విస్తరణ సుందరీకరణ, రహదారుల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడానికి సిద్ధం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ జిడబ్ల్యూ ఎం సి వ్యాప్తంగా 66 డివిజన్లలో 2057 జనాభాకు సరిపడా సీవేరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో బిల్డ్ కాన్ సంస్థ ప్రతినిధులుపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారుఅండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లో భాగంగా 16, 17 డివిజన్లో సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లో ఏర్పాటుకు ప్రతి డివిజన్లో రెండు ఎకరాల స్థలం అవసరము ఉన్నందున , ప్రభుత్వ స్థలం అందుబాటులో లేనందున ప్రైవేటు స్థలాన్ని వెంటనే గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ పరిధిలోని 15, 16,17 డివిజన్లలో అభివృద్ధి పనులను చేపట్టకు పూర్తిగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతంలోని ఆధ్వర్యంలో టి ఎల్ ఎఫ్, ఎస్ఎల్ఎఫ్ ల ద్వారా మార్కెటింగ్ కొరకు సర్వే నిర్వహించి నాలుగు రోజుల్లో నివేదిక సమర్పిస్తామన్నారు. ఆయా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి ఎలా చర్యలు తీసుకుంటామన్నారు.పట్టణ గ్రామీణ ప్రాంత ఎస్ హెచ్ జి మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించుటకు బల్దియా తరఫున తరఫున సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ వరంగల్ జిల్లాల డిఆర్డిఏ లు మేను శ్రీను కౌసల్యా దేవి బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సిపి రవీంద్ర రాదేకర్ , సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, సెక్రటరీ అలివేలు డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్ డి ఎం సి రజిత టిఎంసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచానికే దిక్సూచి అంబేద్కర్

**-ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు**

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*

విశ్వరత్న ప్రపంచ మేధావిగా కీర్తిప్రతిష్టలు పొందుతున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికే దిక్సూచి అని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అన్నారు. భారతరత్న, భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయం ఎబివిపి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంఅంబేద్కర్ దార్శనికత అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి జాత్యహంకారం, ద్వేషం, కుల వివక్షత, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి భారత దేశంలో కుల రహిత సమాజాన్ని కాంక్షించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గ్లోబల్ ఐకాన్అని ఆయన జీవితం నేటి తరాలకే కాక బావితరాలకు కూడా ఆదర్శనీయమని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అన్నారు. ఈ సెమినార్‌లో ఆచార్య ఇస్తారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎబివిపి అధ్యక్షుడు మేరుగు సాయికుమార్, అంబాల కిరణ్, పూజ, డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, గట్టు ప్రశాంత్,సంయుక్త, సాయి ప్రియ, శివ, ఎలేంద్ర, జగత్ కృష్ణ, చంద్ర శేఖర్, జ్ఞానేశ్వర్, సరయు చైతన్య,కావ్య శ్రీ, తనుజ,తదితరులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు యథావిదిగా జరుగుతాయి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ (నాన్ ప్రొఫెషనల్) రెండవ, నాల్గవ, అరవ సెమిస్టర్ రెగ్యులర్ పరిక్షలు, మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరిక్షలు ముందుగా ప్రకటించిన విధంగా ఏప్రిల్ 21 వ తేది నుంచి యధావిదిగా జరుగుతాయి అని విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఏఏ కళాశాలలు అయితే విద్యార్థుల పరిక్షల ఫీజు చెల్లించాయో ఆ కళాశాలల విద్యార్థులకు మాత్రమే పరిక్షలు నిర్వహిస్తామని అ ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ లో చూడవచ్చు అన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

**గన్నారం నుండి తిరుమలాయపల్లి వరకు పాదయాత్ర**

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 15*

రాయపర్తిమండలం లోని గన్నారం, తేట్టేకుంట తండా, మరియు తిరుమలయాపల్లి గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర విజయవంతంగా సాగినది.. మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ, పీసీసీ, జిల్లా కాంగ్రెస్ మరియు లీలిత శ్రీమతి యశస్విని రెడ్డి గారల ఆదేశాలతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ హమ్యానాయక్,కృష్ణారెడ్డి తిలీది వైస్ చైర్మన్,చిర్ర మల్లయ్య లీది సెల్,మచ్చ కుమారస్వామి తీది సెల్,ట్టీ అఫ్రోజ్ మైనారిటీ సెల్,గ్రామ అధ్యక్షులు శ్రీ నరోత్తమ్ రెడ్డి, ఎల్లేష్ నాయకులు గబ్బుట బాబు కోటేశ్వర్, మాచర్ల ప్రభాకర్,రా జయ్య, నయీమ్, శ్రీమతి వనజారాణి,ఉల్లెంగుల నర్సయ్య, కృష్ణ మాచార్యులు,గోవర్ధన్ రెడ్డి, గిరిగాని రాజు, గుగులోత్ శ్రీనివాస్ మరియు మాజీ సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాదయాత్ర ను విజయవంతం చేసినందుకు అభినందనలు. మహమ్మద్ అక్సర్ మండల్ కోఆర్డినేటర్ అభినందనలు తెలియజేశారు.

## భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*

ప్రభుత్వం భూ సమస్యలు పరిష్కరించుటకు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న భూభారతి రెవెన్యూ నూతన చట్టాలు పై ప్రజలకు అవగాహన కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై తహసీల్దార్ల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణిలు పాల్గొని భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత తాసిల్దార్లను ఆదేశించడమైనది. ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదరాబాద్ శిల్పకళా వేదిక నందు భూభారతి పోర్టల్ నురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ల తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో భూ భారతి చట్టం అమలు తీరు పై దిశ నిర్దేశాలని అమలుచేసే తీరును జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు వివిధ మండలాల తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించి ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ లైన్ నంబర్ 04029313999 ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ భారతి చట్టాన్ని జిల్లాలోని మండలాన్ని ఒక పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రణాళిక సిద్ధం చేయాలని సంబందిత తహసీల్దార్లను ఆదేశించారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు జిల్లాలోని తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారులచే విస్తృతంగా ప్రచారం చేయించాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించడమైనది. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి ్ర ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి నర్సంపేట ఉమారాణి మరియు సంబంధిత మండలాల తాసిల్దారులు కలెక్టరేట్ సూపర్డెంట్లు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలిరావాలి

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**కట్టంగూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త** ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్స వ బహిరంగ సభను విజయవంతం చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండల కేంద్రంలోని సత్యసాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యమ పార్టీగా మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఏడాదిన్నర రేవంత్‌రెడ్డి పాలనపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నట్లు తెలిపారు. రజతోత్స వ సభ తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలి పోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు భయపడి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని ఎద్దేవా చేశారు. ఉద్యమ సమయంలో అందరి కష్టాలు తెలుసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని ప్రజలు నమ్ముతున్నారన్నారు. అతి తక్కువ సమయంలో వైఫల్యం చెందిన ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ పాలన అని చిరుమర్తి విమర్శించారు. నెరవేర్చలేని హామీలతో కాంగ్రెస్ అభాసుపాల యిందన్నారు. మాటలు కోటలు దాటుతున్నా యని, చేతలు మాత్రం లేవన్నారు. రేవంత్ రెడ్డి పాలన అంత సగం సగం ఆగమాగం గా ఉందని, అన్ని రంగాల ప్రజల్లో ఆ పార్టీపై తీవ్ర వ్యతిరేకత మొదలైందన్నారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదు.. రైతు బీమా లేదు.. రుణమాఫీ పూర్తికాలేదు..ఆసరా పింఛన్లు పెంచలేదు.. ఉన్నపింఛన్లు సమయానికి ఇస్తలేరని, ఎన్నికల ముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేసే దుస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని విమర్శించారు. ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కట్టంగూర్ మండలం నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ ఉండా లన్నారు.పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈసమావేశంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరామ్, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, పామన్ గుండ్ల మాజీ సర్పంచ్ వడ్డె సైదిరెడ్డి, నకిరేకల్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ్మా, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జానీ పాషా, నాయకులు గుర్రం సైదులు, దాసరి సంజయ్, గుండగోని రాములు, పెద్ది బాల నర్సింహగౌడ్, నకిరేకంటి నర్సింహ్మా, మునుగోటి ఉత్తరయ్య, మంగదుర్ల వెంకన్న, నోముల వెంకటేశ్వర్లు, దేవరకొండ నరేష్, చౌగోని జనార్ధన్, అంతటి శ్రీను, గుండమల్ల పురుషోత్తం, బీరెల్లి ప్రసాద్, జీడిపల్లి ఉపే జీడిపెల్లి ఉపేందర్ రెడ్డి, జిల్లా యాదయ్య, బెల్లి సుధాకర్, రెడ్డిపల్లి మనోహర్, లింగస్వామి, పోతరాజు నగేశ్, పోగుల సాయికుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# కట్టంగూరు ను మోడల్ మండలం గా గుర్తించి అభివృద్ధి చేయాలి

**ముగిసిన సిపిఎం నాయకుల పాదయాత్ర**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**



**కట్టంగూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త** కట్టంగూరు మండల సిపిఎం కమిటి ఆధ్వర్యంలో ఏప్రిల్ 12 నుండి 15 వరకు మండల వ్యాప్తంగా 22 గ్రామ పంచాయతీలు, 13 ఆవాస గ్రామాలు, 132 కిలోమీటర్లు పల్లె పల్లె ప్రగతి పోరుబాట సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు ఆధ్వర్యం లో నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కారం కొరకు స్థానిక ఎంఆర్ఓ ఆఫీస్ వద్ద ధర్నా మంగళవారం నిర్వహించారు. ఈ ధర్నాకు పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేటికి అమలుకు నోచుకోలేదు,గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, గ్రామాల్లో విద్యుత్తు దీపాలు, పారిశుధ్యం లేక కార్మికులకు నెలల తరబడి జీతాలు ఇవ్వక గ్రామాలు అంధకారములో ఉన్నాయని, మౌళిక అవసరాలయిన త్రాగునీరు, విద్యుత్తు దీపాల, సాగునీరు, పారిశుధ్య సమస్యలు అగమ్యగోచరంగా మారుతున్నాయని విమర్శించారు. మండలములో అరకొర అందుతున్న కృష్ణ జలాలు ప్రజల దాహర్తిని తీర్చడం లేదని, మండలములో సాగునీటి వనరులైన ఆసిఫ్ నగర్ కాలువ, కు పూడిక లేదు ఏండ్లు గడుస్తున్న కాలువలో చెట్లు పొదలు తొలగించకపోవడం, కాలువలకు ఉన్న తూముల షటర్లు మరమ్మతులు చేయలేక చెరువులు, కుంటలకు నీళ్ళు అందలేక పోతున్నాయని పేర్కొన్నారు. ఈ కాలువ నిర్మాణం చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అయిటిపాములలిఫ్ట్ మరమ్మతులను త్వరతగతిన పూర్తి చేయాలని,ప్రాజెక్ట్ కాలువలు త్వరగా పూర్తి చేసి పామనగుండ్ల, ఇస్మాయిల్పల్లి, పిట్టంపల్లి గ్రామాలకు సాగునీరు అందించాలని కోరారు. కట్టంగూరు మండలంలో ప్రవహించే పెద్దవాగుపై చెక్ డ్యాక్ష బ్రిడ్జిలు నిర్మించాలని, మండల వ్యాప్తంగా ఎన్నో ఏండ్లుగా మౌళిక సమస్యలపై అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, గతంలో పాలకులు హామీలు ఇచ్చిన అమలుకు నోచుకోలేని జూనియర్ కాలేజ్, మిని స్టేడియం, గురుకుల పాఠశాలను నిర్వహించడానికి బిల్డింగ్ నిర్మించలేక ప్రక్క మండలంలో నిర్వహిస్తున్నా రన్నారు. అసంపూర్తిగా ఉన్న ఎస్సీ హాస్టల్ బిల్డింగ్ పూర్తి చేయలేదు. 24 గంటలవైద్య సదుపాయం అందుబాటులోకి లేదని, కొన్ని గ్రామాల్లో ఈరోజుకు అంతర్గత రోడ్లు లేవు. లింక్ రోడ్లు సంవత్సరాల తరబడి మెటల్ రోడ్లుగా కాలేదని,. బిటి రోడ్లు దెబ్బతిని అధ్వానంగా గుంతలు, గుంతలుగా మరి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయారన్నారు. కావున ఇట్టి మండల వ్యాప్త సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని కట్టంగూరు మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ కు వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చిలుమల రామ స్వామి, మురారి మోహన్, జాల రమేష్, గర్ర సతీష్, గడగోజు రవీంద్రచారి, ఉట్కూరి సుజాత జాల అంజనేయులు, చిలుకూరు సైదులు, చెరుకు లక్ష్మయ్య, ముస్కు రవీందర్, జ్యోతి, పార్టీ మండల కమిటి సభ్యులు యన్న నర్సిరెడ్డి, ఇటుకుల సురేందర్, కట్టభక్కయ్య, కొండూరు సత్తయ్య, మాద సైదులు, గుడుగుంట్ల రామకృష్ణ, శాఖ కార్యదర్శులు పెంజర్ల కృష్ణ, గద్దపాటి సుధాకర్, గోలి స్వామి,శాఖ సభ్యులు యనమాళ్ళ ప్రవీణ్, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# క్వింటాలుకు 500 మద్దతు ధర ఇవ్వాలి

**చిట్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

క్వింటాల్ కు 500 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చ జాతీయ నాయకుడు గోలి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనర్లను, బస్తాలను ఏర్పాటు చేసి కొనుగోలను వేగవంతం చేయాలని ఆయన కోరారు. అకాల వర్షం వల్ల నష్టపోయిన వ్యక్తికి ఎకరానికి 30000 రూపాయలు చేయాలని ఉన్నారు రాష్ట్రంలో కేంద్ర ప్రవేశపెట్టిన ఫసల్ బీమాను అమలు చేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిగుంట్ల సాయన్న, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మాలింగం యాదవ్, పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, మిర్యాల వెంకన్న, అంశాల అనిల్ కుమార్, జయరపు రామకృష్ణ, కందటి చంద్రారెడ్డి ఉదయ్ తదితరులు ఉన్నారు.






# అంగన్వాడి కేంద్రంలో అవగాహన

**డిండి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



డిండి మండల పరిధిలోని దాసరి నెమలి పూర్ కింది శేశాయికుంట బొల్లనపల్లి పెద్ద తండా అగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం మొదటి 1000 రోజులు ప్రాముఖ్యత గురించి అంటే గర్భిణీ స్త్రీ గర్భం దాల్చినప్పటినుంచి బిడ్డ పుట్టిన 2 సంవత్సరాలు గర్భిణీ బాలింత ఎటువంటి పౌష్టిక ఆహారం తీసుకోవాలో సూపర్వైజర్ రమణ తెలిపారు సమతుల్య ఆహారం అంటే పాలు పండ్లు ఆకుకూరలు కూరగాయలు మాంసాహారం చిరుధాన్యాలు పప్పు ధాన్యాలు బెల్లం తో కూడిన ఆహారం తీసుకోవాలి బాలింత బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి ముర్రుపాలు వ్యాధి నిరోధక టీకా తో సమానం బాలింత బిడ్డకి 6 నెలల వరకు తల్లి పాలు పట్టించాలి7 నెలల తర్వాత తల్లి పాల తో పాటు బిడ్డకి అదనపు ఆహారం అందజేయాలి కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు శోభ పద్మ భారతి భాగ్య వాలి ఆయాలు సైద లక్ష్మి గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేతల ఇంటింటి ప్రచారం

**కట్టంగూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో మాజీ ప్రధాని అటల్బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా గామ్ ఛలో అభియాన్ కార్యక్రమములో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలతో ముఖాముఖి చర్చించారు. ప్రధానమంత్రి మోడీ జీ చేస్తున్న పనులకు వారు మోడీ జీ గారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండలం బీజేపీ అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్, జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు, బూత్ ప్రెసిడెంట్ సురిగె సైదులు, చెవిగోని శేఖర్, పబ్బు వినయ్, అంతటి రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాలియా బస్టాండ్ లో అగ్నిమాపక వారోత్సవాలు

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 15:**



అగ్నిమాపక వారోత్స వాలలో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని బస్టాండ్ లో మంగళ వారం అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదా లపై ప్రయాణి కులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో మాక్ డ్రిల్ నిర్వహించి అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా అగ్నిప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో హాలియా అగ్నిమాపక కేంద్ర అధికారి ఎస్ వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, ఎల్ ఎఫ్ రమేష్, డిఓపి రామ్ రెడ్డి, ఎఫ్ఎం గోవిందయ్య, నాగరాజు, రాము, హెచ్ జి ఎఫ్ ఎం మంగయ్య, ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

*మోటకొండూర్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన ఏ ఐ టీ యూ సీ జెండాను జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు



రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ నెల 21,22 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగే రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ ను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూకార్మికుల హక్కుల కోసం ఏ ఐ టీ యూ సీ నిరంతరం రాజిలేనీ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. పేరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ, చెక్క వెంకటేష్, కుసుమని హరిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శులు బీరకాయల మల్లేష్, గానబోయిన వెంకటేష్, గోపగాని రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం కొల్లూరి మల్లేష్, బోళ్ల శ్రీనివాస్, బోట్ల జహంగీర్, బోట్ల శ్రీను, నవగపల్లి నర్సింహా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి, ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, చేరాల లింగయ్య, పబ్బుల రాజు, ముక్కెర్ల కొమురయ్య, కందుకూరి దుర్యోధన్, తదితరులు పాల్గొన్నారు

# మండలంలో ఆహార భద్రత కమీషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ

*కొండమల్లేపల్లి,15ఏప్రిల్,ప్రభాతవార్త:*

ఆహార భద్రత చట్టం 2013ను పకడ్బందీగా అమలు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన ఆహార భద్రత కమీషన్ సభ్యులు శారద, భారతి, జ్యోతిలతో కలిసి నల్లగొండ జిల్లా గిరిజన ప్రాంతమైన కొండమల్లేపల్లి మండల కేంద్రంతోపాటు దోనియాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీలు





నిర్వహించి, జాతీయ ఆహార భద్రత చట్టం తీరును పరిశీలించారు. మండల కేంద్రంలోని 3 నెంబర్ చౌకధర దుకాణాన్ని తనిఖీ చేసి బియ్యం, రేషన్ సరుకుల గురించి ఆరా తీశారు. స్టాక్, రికార్డుల నిర్వహణ, తూకం తదితర విషయాలతోపాటు సన్నబియ్యం క్వాలిటీ ఎలా ఉందని డీలర్‌ను అడిగారు. సన్నబియ్యంలో నూకలు వస్తున్నాయా, సన్నబియ్యం బాగానే ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం పట్ల లబ్దిదారులు ఎలా స్పందిస్తున్నారని డీలర్ కిషోర్‌ను ప్రశ్నించారు. ఇప్పటివరకు ఎలాంటి సమస్యలు రాలేదని డీలర్ కిషోర్ తెలిపారు. ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే ఫిర్యాదు చేసేందుకు నోడల్ అధికారి, ఇతర అధికారుల పేర్లతో ఫ్లెక్సీలు, ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేశారా అని అడిగారు. అక్కడే ఉన్న లబ్దిదారులతో కమీషన్ సభ్యులు ముఖాముకి మాట్లాడారు. లబ్దిదారులు సన్నబియ్యం పంపిణిపై, డీలర్‌పై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. దోనియాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో 14మంది పిల్లలకుగాను 10మంది హాజరు అయ్యారని, గర్భిణీ స్త్రీలు 6గురికి ముగ్గురు హాజరయ్యారని నిర్వాహకురాలు బుచ్చమ్మ తెలిపారు. పాలు, గుడ్లు, పండ్లు ఇక్కడే ఇవ్వడం జరుగుతుందని ,ప్రతీరోజు వీటిని పంపిణి చేస్తున్నామని నిర్వాహకురాలు తెలపగా, గర్భిణీ స్త్రీలతో కమీషన్ సభ్యులు మాట్లాడి నిర్ధారణ చేసుకున్నారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు పాలు, కందిపప్పు తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంద్వారా అందించే పౌష్టికాహారం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటగది, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, ఎంత భోజనం వండుతున్నారు. వంట ఎన్ని కిలోలు వండారు రికార్డుల నిర్వహణ, తదితర విషయాలను వంటవారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలపట్ల శ్రద్ధ వహించాలని



ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో స్వచ్ఛమైన వాతావరణం కోసం మొక్కలు నాటాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యంపట్ల శ్రద్ధవహించాలన్నారు. వారివెంట ఆర్డీవో రమణారెడ్డి, డిఆర్‌డివో శేఖర్‌రెడ్డి, జడ్పీ సిఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి హరీష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డీవో భిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్, జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్, డిపిఆర్‌ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ఎండి అన్వర్ హుస్సేన్, ఎంపిడివో బాలరాజురెడ్డి, డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, ఆర్‌ఐ శ్రీనివాస్, సిడిపివో సరళ, ఎంఈవో నాగేశ్వర్‌రావు నాయక్, పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్, ఎస్‌ఐ ముత్యాల రామ్మూర్తి, వివిదశాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని ప్రైవేటు పరం కానివ్వకండి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 15*



మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ప్రైవేటు ఆక్రమణదారులు అక్రమ కట్టడాలను కడుతున్నారని, వారిని వెంటనే నిలువరించాలని కోరుతూ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్ రావును కోరుతూ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేశ్ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెం.550లో టిజిఐఐసికి చెందిన భూములు ఉండగా వాటిలో ప్రైవేటు కంపెనీ వారు ఆక్రమించి కట్టడాలను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇటువంటి ఆక్రమ కట్టడాలను నిలువరించడంతో పాటు అదే సర్వే నెంంబర్‌లో గతంలో పేటలకు పట్టాలను పంచగా ఇమగిలిని భూమిని కూడారు అర్హులైన పేదలకు పట్టాలను ఇప్పించాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు. దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# వ్యవసాయ మోటార్ల చోరీ

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 15*

మండలంలోని షాపల్లి గ్రామంలో కన్నెబోయిన శ్రీను వ్యవసాయ భావి దగ్గర ఈ నెల 10న గుర్తుతెలియని వ్యక్తులు వ్యవసాయ మోటర్‌ని దొంగలించారు. ఈ విషయాన్ని బాధితులు పోలీసులకు సమాచారాన్ని అందించి ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. గతంలో దాదాపు20 మోటర్లు 6 స్టాటర్లు పోయినయని బాధితులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# గారకుంట తండాలో కంటి వైద్య శిబిరం



*గరిడేపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :*

మండలం లోని గారకుంట తండా గ్రామంలో లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని. మంగళవారం హెచ్.ఎన్.ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న ప్రజల తో పాటు గార కుంట తండా గ్రామ ప్రజలు 110 మంది పాల్గొన్నారు. వీరందరికీ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 36 మందికి కంటి ఆపరేషన్ల కొరకు సూర్యాపేట లయన్స్ క్లబ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. గ్రామంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్ ఎన్ ఎస్ బ్రదర్స్ అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బంగారు స్వాతి, క్యాంప్ ఆర్గనైజర్ బాణాల వీరేందర్ చారి, హెచ్ఎంఎస్ బ్రదర్ సభ్యులు, కార్యక్రమం నిర్వాహకులు నరేందర్ నాయక్, బచ్చలకూరి కోటయ్య, బానోతు రవీందర్, గుగులోతు వెంకట్రామ్ నాయక్, రవి, చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల రక్షణ, సంరక్షణ కోసం హెల్ప్ లైన్ ను సద్వినియోగం చేసుకోవాలి



*తుర్కపల్లి ,ఏప్రిల్ 15 ప్రభాత వార్త*

పిల్లల రక్షణ సంరక్షణ కోసం 10 98 హెల్ప్ లైన్ నెంబర్ను సద్వినియోగం చేసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ తూటి మహిపాల్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎన్ ఆర్ ఈజీఎస్ సభ్యులకు చైల్డ్ హెల్ప్ లైన్ 10 98 గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల రక్షణ, సంరక్షణ అవసరమైన బాల్య వివాహాలు, వీధి బాలలు, అక్రమ దత్తత జరిగిన ,ఆశ్రయం లేని పిల్లలకు ఆశ్రయం కల్పించాలన్న చైల్డ్ హెల్ప్ లైన్ కి ఫోన్ చేయాలని తెలిపారు. పిల్లలకు ఉన్నత చదువులు అందించాలని, విద్యా తోటి వారు ఉజ్వల భవిష్యత్తు పొందాలని, చైల్డ్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని అన్నారు

# ఘనంగా తెల్లబాటి పుట్టినరోజు వేడుకలు



*గరిడేపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి తెల్లబాటి నరేష్ పుట్టినరోజు వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. చెన్నపట్నం ఫిల్టర్ కాఫీ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయనకుపలువురు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ కృష్ణ నాయక్, హుజూర్నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరం రెడ్డి శెంబిరెడ్డి, నాగార్జున, నిరాపోలు నవీన్, అధికార ప్రతినిధి రామ్ సైదులు, పెండెం వెంకట్రాములు, బచ్చలకూరి నాగ శేఖర్, ఇంజమూరి రాజేష్, రామస్వామి ,రేవూరి వీరస్వామి, మాజీ ఎంపీటీసీలు కడప ఇస్సాక్, శోభన్ బాబు, కీత నాగరాజు, తోట బిక్షం, మా శెట్టి శ్రీహరి, పిడమర్తి అంజి, పెండెం వీరయ్య, చామకూరి అంజి, కరుణాకర్, నరహరి, చింతల సతీష్, నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు

# అరోగ్యకరమైన అహార పదార్థాలను తీసుకోవాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త





పరిసర ప్రాంతాల్లో చౌకగా లభించే చిరు ధాన్యాలను ఉపయోగించి అరోగ్యకరమైన అహార పదార్థాలను తీసుకోవాలనిఅంగన్‌వాడీ సూపర్‌వైజర్ మహ్మద్ నజీమాబేగం అన్నారు. మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అదేశానుసారంగాంధీనగర్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ్ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమె మాట్లాడుతూగర్భిణీలకు, బాలింతలకు, లబ్దిదారులకు వివిధ రకాల పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పోస్టర్లు,బ్యానర్లను అంగన్ కేంద్రాల్లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అర్.పి.రమణ, అంగన్‌వాడీ టీచర్లు ఎల్లమ్మ, భారతి,సైదమ్మ, అంగన్‌వాడీ హెల్పర్లు రమణ, ఎల్లమ్మ, రాధ, కవిత తదితరులు పాల్గొన్నారు.పోషకాహారం తీసుకోవాలి: ఎంపిడిఓ గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీలు అందించే పోషకాహారం తీసుకోవాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ ప్రాజెక్ట్ పరిధిలోని అన్నారం సెక్టార్ టీక్యాతండా అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని పోషణ్ పక్షం కార్యక్రమాన్నిమిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అదేశానుసారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ కళావతి, టిఎలు రాజేశ్వరి, పురుషోత్తం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధికఅంగన్‌వాడీ టీచర్లు కమల, కవిత, ఝాన్సీ, లక్ష్మి, సునీత, అశాలు, పంచాయతీ కార్యదర్శి తాహెరా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి టీకాల ను సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ వినయ్ కుమార్

మాడుగులపల్లి, ఏప్రిల్ 15ప్రభాతవార్త



పశువులకు ఉచితంగా వేసే గాలి కుంటు వ్యాది టీకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు , తెలంగాణ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడు మండల కేంద్రం లోని,పశు వైద్యశాల వద్ద ఉచితంగా గేదెలకు ,తెల్ల పశువులకు ,ఆవులకు,యెడ్లకువాటి దూడలకు,నాలుగు నేలల వయస్సు కలిగిన పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకై టీకాలు వేయనున్నట్లు,ఈ అవకాశన్ని పాడి రైతులు వినియోగించు కోవాలని కోరారు.

## బారాస మండల అడహాక్ కమిటీ ఇంచార్జిగా వెంకటాచారి.

త్రిపురారం. ప్రభాతవార్త:



త్రిపురారం మండల భారత రాష్ట్ర సమితి ( బారాస ) మండల అడహాక్ కమిటి ఇంచార్జిగా మండలంలోని నీలాయిగూడెం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు పామోజు వెంకటాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం స్థానికంగా ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశంలో మండల నూతన అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ మండల నూతన అడహాక్ కమిటీ ఇన్చార్జిగా ప్రస్తుతం మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న పామోజు వెంకటాచారి తో పాటు 13 మంది కమిటీ సభ్యులను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అడహా క్ ఇన్చార్జిగా నియమితులైన వెంకటాచారి మాట్లాడుతూ నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ మార్గ నిర్దేశంలో అందరి సహకారంతో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులుగా ఎన్నుకున్న అనుముల శ్రీనివాస్ రెడ్డి, కామర్ల జానయ్య, గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, మడుపు వెంకటేశ్వర్లు, రాయినబో యిన వెంకన్న యాదవ్, మజ్జిగపు వెంకట్ రెడ్డి, సుశీల్ నాయక్, తదితరులనుప లువురు అభినందించారు.

## 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజితోత్సవసభను విజయవంతం చేయండి

తిరుమలగిరి ఏప్రిల్ 15 ప్రభాతవార్త.



ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్స వ సభ నేపథ్యంలో తిరుమలగిరి పట్టణంలోని వంగపల్లి నర్స య్య ఫంక్షన్ హాల్లో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ అధ్యక్షతన తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మరియు జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా కేసీఆర్ని కోరుకుంటున్నారని ఆయన అన్నారు సంవత్స ర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రజలలో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటూ కెసిఆర్ ముఖ్యమంత్రి అయితే రాష్టంలో పేదలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు గతంలో 24 గంటల కరెంటు ఉంటే ఇప్పుడు సక్రమంగా కరెంటు ఇవ్వలేకపోతున్నారని విద్యాసంస్థ ల్లో చాలా లోపాలు ఉన్నాయని ఆయన తెలిపారు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇవన్నీ ఎదుర్కొని స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ పార్టీని బలపరిచి అత్యధికంగా గెలిపించాలని ఆయన సూచించారు వరంగల్ సభలో కేటీఆర్ దిశా దశ నిర్దేషణ చేస్తారని అందుకే అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్స న్ గుజ్జ దీపికా యుగంధర్ రావు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి చింతల వెంకటేశ్వర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ రాఘవేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ సన్మానించిన బీసీ సంఘం నాయకులు

తిరుమలగిరి ఏప్రిల్ 15 ప్రభాతవార్త.



తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సో జు చామంతి నరేష్ లను బిసి సంఘం నాయకులు మంగళవారం నాడు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభూ కొత్తగట్టు మల్లయ్య, దీన దయల్, మొల్కపురి శ్రీకాంత్ గౌడ్, జలగం రామచంద్రన్ గౌడ్, డాక్టర్ గిరి గౌడ్, డాక్టర్ సుందర్, పసునూరి శ్రీనివాసులు, వంగరి బ్రహ్మం, అనంతుల శ్రీనివాస్ గౌడ్, అంబటి మహేష్ గౌడ్, కాసాని శ్యామ్ యాదవ్, ముద్దంగుల యాదగిరి, సుంకరి కిరణ్, గూడూరు వెంకన్న, పులిమామిడి బిక్షం, శీలం ఉపేందర్ గౌడ్, వేల్పుల వెంకన్న, కోండ సోమయ్య, గూడూరు శ్రీనివాస్, విజయ్, మున్నా, చంటి తరుణ్, రషీద్, తదితరులు పాల్గొంటున్నారు.

# మిర్యాలగూడ వార్త

## సబ్ కలెక్టర్ విద్యార్థినిలకు పరుపుల పంపిణీ

మిర్యాలగూడ ఏప్రిల్ 15 ప్రభాతవార్త




మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ మాలేపాటి జన్మదినాన్ని పురస్కరించుకొని అయన మంగళవారం స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు పరుపులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వంకల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. వసతి గృహ నిర్వాహకులతో మాట్లాడుతూప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం నాణ్యమైన, మెరుగైన శుభ్రమైన అహార పదార్థాలను అందించడంతో పాటుపరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినిలు వార్డెన్ సావిత్రితో కలిసి ఘనంగా సబ్ కలెక్టర్నుసన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, హాస్టల్ సిబ్బందిలున్నారు.

## మెరుగైన చికిత్స అందించాలి

### ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం అవంతీపురం పరిధిలోని సూర్యతేజ రైస్‌మిల్లు యాజమాన్యం, సిబ్బంది దాడిలో గాయపడి చికిత్స పొందుత ున్నబాదలాపురం గ్రామానికి చెందిన రైతు శివనేని నాగరాజుకు మెరుగైన వైద్య సేవలందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) కోరారు.మంగళవారం స్థానిక బాలాజీ అసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగరాజును ఎమ్మెల్యే పరామర్శించి మాట్లాడారు. నాగరాజుకు అండగా ఉంటామన్నారు.

## ముగిసిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ

. త్రిపురారం .ప్రభాతవార్త:

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ గడు వు ఈనెల 15తో ముగిసినట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి తెలిపారు. మంగళవారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటనవిడుదల చేస్తూ మార్చి 15 నుండి ఈనెల 15 వరకు అర్హులైన యువత వివిధ కార్పొరేషన్ల ద్వారా వ్యవసాయ, వ్యవసాయేతర, పారిశ్రామిక రంగాలకు చెందిన యూనిట్ల ఏర్పాటుకు తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా 1326 దరఖాస్తులు అందినట్లు ఆమె తెలిపారు.

# కార్మికుల హక్కులు సాధించుకున్న రోజు మేడే దినోత్సవం

**హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త**

:కార్మికుల హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న రోజుగా మేడే దినోత్స వంకు చారిత్రక గుర్తింపు ఉన్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటే శ్వర్లు లు అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాల యంలో మే 1 నిర్వహించే మేడే నిర్వ హణ సన్నహాక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రపంచంలో పారిశ్రామిక ప్రగతి, కట్టడాలు, నిర్మాణాలు, రవాణా రంగం మొదలైన అంశాలు కార్మికుడి శ్రమ చే తనే



సృష్టించ బడ్డాయని గుర్తు చేశా రు. దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర మరువలేనిదని కానీ నేడు కార్మికుల హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించా రు. ఎన్నో పోరాటాల ద్వారా పోరాడి సాధించుకున్న అనేక కార్మికుల హక్కు లను, చట్టాలను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ ల ద్వారా కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా మార్పు లు చేస్తుందన్నారు. మే డే స్ఫూర్తి తో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరే క విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ పార్టీ నిరంతరం కార్మికుల, కర్షకుల, పీడిత వర్గాల పక్షాన పోరాడు తుందన్నారు. కార్మిక సంఘాలు గా ఐక్యమ త్యంతో నే కార్మికులు హక్కు లు సాధించగలరని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు సోమగాని కృష్ణ, జక్కుల శ్రీను, ఇందిరాల వెంకటేశ్వర్లు, యల్లావుల ఉమా, చక్రాల స్టాలిన్, జడ వెంకన్న, చెన్నగాని సైదు లు, యల్లావుల సురేందర్ నలమాద వెంకటేశ్వర్లు, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎందరికో ఆదర్శం



**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 15, ప్రభా త వార్త:**

ఉపాధ్యాయ వృత్తి ఎందరికో ఆదర్శ ప్రాయమైనదని డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ జిసి రాజారత్నం అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్ట ణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మాతంగి ప్రభాకరరావు పదవీ విరమణ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆ యన మాట్లాడుతూ పదవీ విరమణ వయసు కే కానీ సేవకు కాదని రిటైర్మెం ట్ తర్వాత సాధ్యమైనంత వరకు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపు ని చ్చారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృ త్తిని ఎంచుకున్న ఉపాధ్యాయులు విద్యార్థుల్లో మంచి లక్షణాలు పెంపొం దేలా కృషిచేసి ఆదర్శవంతమైన సమా జానికి బాటలు వేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యా య సంఘం నేతలు మాట్లాడుతూ ప్రభా కర్ రావు విద్యా భోదన తో పాటు ఎన్నో సామాజిక సేవా కార్య క్రమాల్లో పాల్గొన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేంద ర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్, ఎంఈ ఓ లు సైదా నాయక్, ఛత్రు నాయక్, గురవయ్య, పెనుగొండ శ్రీనివాస్, బొల్లు రాంబాబు, వేముల శ్రీనివాస్, అన్నపురెడ్డి రాజశేఖర్ రెడ్డి, అత్తి వెంకటేశ్వర్లు, పప్పుల వీరబాబు, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**గరిడేపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని రాయినిగూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని కీతవారిగూడెంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గరిడేపల్లి మండల తహసిల్దార్ బండ కవితతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయని గూడెం సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంఘం పరిధిలో రైతులంతా కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తద్వారా మద్దతు ధర పొందే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. రైతాంగానికి ప్రయోజనాలు చేకూర్చాలని లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ ఏపిఓ సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు రామాంజి గౌడ్, మాజీ ఎంపీటీసీ బాల్దురి సందీప్, చింతకాయల సైదులు, మాజీ సర్పంచులు ముత్తినేని సుబ్బయ్య, మంగళగిరి నాగరాజు తో పాటు పలువురు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి కి మాన్యుసూక్తం తో అభిషేకం

**హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్15,ప్రభాతవార్త:**



హుజూర్‌నగర్ మండలం గోపాలపురం లోని ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి వారికి మాన్యుసూక్తం తో అభిషేకం, గంధసింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన, స్వామివారికి పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు.ప్రసాదనివేదన అనంతరం భక్తులకు నీరాజన మంత్రపుష్పం గావించి తీర్థప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో భక్తులు, గ్రామప్రజలు పాల్గొన్నారు .

## ఆంజనేయస్వామి కి ప్రత్యేక అర్చనలు



**హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:**

మండలంలోని బూరుగడ్డ శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయస్వామి కి బ్రహ్మోత్స వాల సందర్భంగా పంచామృతఅభిషేకము అర్చకులు ఘనంగా నిర్వహించారు.108 నాగవల్లీదళాలతో సహస్త్రనామార్చన,గంధ సింధూరము తో అలకరించి,పానకం,వడపప్పు,వివిధ రకాల ఫలములు, పులిహోర,వడమాలలతో ప్రసాదనివేదన గావించారు.అనంతరం భక్తులకు ప్రసాదవినిమయం చేశారు. అధ్యయనోత్సవ తిరుక్కళ్యాణ బ్రహ్మోత్స వాలలో భాగంగా మహాపూర్ణహతి నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురువయ్య,ధర్మకర్తలు,ఈవో ఎంపీ లక్ష్మణరావు, యజ్ఞాచార్యులు ముడుంబై పవన్ కుమారాచార్యులు,ఆలయఅర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,ముడుంబై లక్ష్మీనరసింహ చార్యులు,ముడుంబై లక్ష్మీనాధాచార్యులు,ముడుంబై మధుసూదనా చార్యులు, ముడుంబై శ్రీరంగాచార్యులు,యరగాని గోపాలం,శీలం సైదులు,పూర్ణ, నాగేంద్రప్రసాదు, అంజయ్య, వెంకటేశ్వర్లు, వీరస్వామి, అనసూర్యమ్మ, ముడుంబై లక్ష్మి,అరుణమ్మ,పుష్ప,కావ్య, కళావతి, విజయ,కొత్త ప్రవీణ్‌కుమార్, ఆలయసిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

**మేళ్లచెరువు ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో, శ్రీసీతారామా లయంలో, ప్రియానగర్‌లో వేంచేసి యున్న శ్రీకోదండ రామాల యంలో మంగళవారం సందర్భంగా శ్రీహనుమా చాలీసా పారాయణములు, సింధూరం తో, అనేక రకాల పుష్పమాలలతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు,దై వనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు జరిగాయి.ఈ కార్యక్రమాల్లో శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త:**



పౌర సరఫరాలు, భారీ నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి సహాయ సహకారలతో హుజూర్ నగర్ పట్టణంలోని 19 వ వార్డులో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ 60,000 వేల చెక్కును లబ్ధిదారుడు ఎల్లావుల లింగయ్యకు 19 వ వార్డ్ కంటెస్టెంట్ కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్, నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ షైక్ సైదా లు మంగళవారం అందించా రు. వల్లపుదాసు కృష్ణ గౌడ్, శేక్ సైదా లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కంటే ఇప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరగా అందు తున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు రమేష్,కాంగ్రెస్ పార్టి నాయకులు పాల్గొన్నారు

## స్తంభాలు వేశారు లైట్లు వెలిగించేది ఎప్పుడో



**నేరేడుచర్ల ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని జాన్ పహాడ్ రోడ్డులో అభివృద్ధి పనుల్లో భాగంగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్న లైట్లు వెలిగించేది ఎప్పుడో స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల క్రింద 15 కోట్ల రూపాయలు మంజూరు కాగా మున్సిపాలిటీ పరిధిలోని జాన్ పహాడ్ రోడ్డు, రామాపురం రోడ్డు, మున్సిపాలిటీ రోడ్డు విస్తరణ చేపట్టి రహదారులు మురుగు కాలువలు విద్యుత్తు లైట్లు ఏర్పాటు పనులు చేపట్టారు ఈ పనులు నత్తనడకన నడుస్తూ ఎట్టకేలకు రహదారి విస్తరణ రోడ్డు నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం పనులు పూర్తయ్యాయి, జాన్ పహాడ్ రోడ్డులో ఈ నిధులలో 41.25 లక్షలతో ప్రధాన కూడలి నుండి మల్లికార్జున రైస్ మిల్ వరకు సెంట్రల్ లైటింగ్ కోసం విద్యుత్ స్తంభాలు వేశారు, ఈ స్తంభాలు వేసి నెలలు గడుస్తున్న లైట్లు వెలిగించడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది, సెంట్రల్ లైటింగ్ విద్యుత్ కాంతులు చూడాలని ఎదురుచూస్తున్న స్థానికులు నిరాశకు గురవుతున్నారు, వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సెంట్రల్ విద్యుత్ లైటింగ్ త్వరితగతిన వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## 17న హుజూర్ నగర్ లో జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రారంభం

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ కు నూతనంగా మంజూరు ఐన మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఈనెల 17 న గురువారం ఉదయం 10 గంట లకు హైకోర్టు న్యాయమూర్తి, సూర్యా పేట జిల్లా పోర్టు పోలియో జడ్జి రాధా రాణి వర్చువల్ గా ప్రారంభించనున్నా రని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్చువల్ ప్రారంభ కార్యక్రమం లో హైకోర్టు న్యాయమూర్తులు వినోద్ కుమార్, లక్ష్మణ్, సుజన, సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యామ్ శ్రీ ముఖ్య అతిధులు గా పాల్గొననున్నా రని ఆయన తెలిపారు. ఉమ్మడి నల్ల గొండ జిల్లాలోని అన్ని బార్ అసోసి యేషన్ల సభ్యులు, న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసింది గా ఆయన ఆహ్వానించారు .

## అగ్ని నివారణ పట్ల అవగాహన పెంచుకోవాలి



ఆలేరు ఏప్రిల్ 15 ప్రభాతవార్త

అగ్ని నివారణ పట్ల ప్రతి ఒక్కరూ అవ గాహన పెంపొందిం చుకొని సురక్షిత భరతావని నిర్మిద్దా మని ఆలేరు ఫైర్ స్టేషన్ ఇంచార్జ్ అధికారి డాక్టర్ బాబీ, అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల పురస్కరించుకొని, మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రం బస్టాండ్ ఆవరణంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అగ్నిమాపక ప్రమాదాలు జరిగినప్పుడు మంటలు ఏ విధంగా ఆర్పాలో డెమో రూపంలో చూపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుకర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం..



ఆలేరు ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఆలేరు పట్టణం లో ఇటీవల ఆలేరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం దినేష్ గార్డెన్ ఏర్పాటుచేసిన ఎన్నికల అధికారి హనుమంతు, సిద్దులు, మురళి కృష్ణ అధ్యక్షతన..అధ్యక్షులు మిరియాల వనమరాజు, ఉపాధ్యక్షులు హరికృష్ణ, కార్యదర్శి చాంద్ పాషా, సహాయ కార్యదర్శి రావుల రవీందర్, కోశాధికారి పారునది రవి కుమార్, ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ. బార్ అసోసియేషన్ సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జుకంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మోటకొండూర్ ఏప్రిల్ 15 ప్రభాత వార్త



మండల పరిధిలోని అమ్మనబోల్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎర్ర చిన్న రాములు మరణించడంతో మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెన్నల్లల సంజీవరెడ్డి దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల, ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు శీల బాలక్రిష్ణ , కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లమాస విశ్వనాథం, రామిరెడ్డి, జక్కుల జీరంజీవి, ఈరగాని పాండరి, ఆలేటి నరేందర్, మరియాల నరేష్, ఉదర్ రవి, క్యాసగల్ల స్వామి, మల్లేష్ ఆంజనేయులు, మాదరబోయిన నరేష్ ,సింగనబోయిన ప్రవీణ్ క్యాసగల్ల అన్వేష్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లిలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన పట్టణంలోని ఎమ్మెన్నార్ గార్డెన్ లో సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా ఎనిమిదో వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. గ్రామీణ వైద్యుల్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిసికే నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజ్ కుమార్, సీనియర్ గ్రామీణ వైద్యులు ఆకుల దేవయ్య, కృష్ణ, శివయ్య, నాగేష్ ,నరేష్ సిల్వేరు రవి, మహేష్, సత్యం, ఎల్లేష్, బాలచందర్, లక్ష్మణ్, సత్యం, శేఖర్, దుర్గయ్య ,రంగరాజు, షరీఫ్, కృష్ణ, పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



ఆలేరు ఏప్రిల్ 15 ప్రభాతవార్త

గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనిఆలేరు పిఎసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం అన్నారు. మంగళవారం ఆలేరు మండలం మంతపురి, శారజీపేట, పటేల్ గూడెం, గ్రామంలలో పి ఏ సీ ఎస్ అధ్యర్యంలో ఏర్పాటు చేసిన ధ్యానం కొనుగోలు కేంద్రాని ప్రారంభించరు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకొని మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్లు కుళ్ళ సిద్దులు, బిసు కృష్ణం రాజు, దాడిగే అంజయ్య, బిక్షపతి, మార్కెట్ కమిటీ మాజి డైరెక్టర్ కుండె సంపత్, మధు సుధన్ రెడ్డి, కమ్మంపల్లి శ్రీరాములు, కుళ్ళ సాయిలు, జహంగీర్, రాంనర్సయ్య, సత్తిష్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు పెరపు స్వామి, బిట్కూరి మహేష్, కృష్ణ, సీ ఈ ఓ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## కేంద్రాల ఏర్పాటు జాప్యంతో రైతులకు నష్టాలు

రాజపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

రాజపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం చేయడంలో జాప్యం జరగడంతో రైతులు నష్టపోతున్నట్లు బిజెపి జిల్లా నాయకులు దాచేపల్లి రాజు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంట కోసిన రైతులు తమ ధాన్యాన్ని నేరుగా రైస్ మిల్లర్లకు, ఇతర వ్యాపారస్తులకు విక్రయిస్తున్నారని దీంతో రైతులు నష్టపోతున్నట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో అన్నదాతలు తప్పని పరిస్థితుల్లో ధాన్యాన్ని వేరే చోట విక్రయిస్తున్నట్లు రాజు చెప్పారు. ఓవైపు వడగండ్ల భయం వెంటాడుతుండడంతో గత్యంతరం లేక వడ్లను నష్టానికి అమ్ముతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి మిగిలిన రైతులకు న్యాయం చేయాలని దాచేపల్లి రాజు డిమాండ్ చేశారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి



ఆలేరు ఏప్రిల్ 15 ప్రభాతవార్త

జాతీయ ఉపాధి హామీ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ వ్యవసా కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకాంటి పౌల్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎండ తీవ్రతరంగా ఉన్న సందర్భంలో ఉపాధి కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే ఇవ్వాలని, జనవరి నెలలో వరకే బిల్లులు అందాయని, ఫిబ్రవరి, మార్చి ఏప్రిల్ సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని,.నూతన జాబ్ కార్డులు మంజూరు చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ మిట్ట శంకరయ్య మేకల బాలరాజు నంగునూరు మల్లేష్ ఈరసరుకు సోములు రమణమ్మ పుష్పమ్మ చెక్కిళ్ల అంజమ్మ అలివేలు, భీమ గాని శోభ గిరిజ మరిగడి పాపమ్మ భూలక్ష్మి మ్మ జంగిడి లలిత మిట్టపల్లి మణెమ్మ మైరం లక్ష్మి మ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

తుర్కపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం గంధ మల్ల, ఇంద్రనగర్ గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలను, రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ప్రజలందరికీ గ్రామంలో తిరుగుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ డొంకన వెంకటేష్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, భూక్య రాజారామ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, సీనియర్ నాయకులు ఎలగల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు జినుకల ఎల్లేష్ యాదవ్, చాప కిష్టయ్య, ధనుంజయ ,శ్రీశైలం, తిరుపతి బాలరాజు మోత్కుపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త



## డాక్టరేట్ పట్టా పొందిన చాట్లపల్లి

రాజాపేట ఏప్రిల్ 15 ప్రభాతవార్త



రాజపేట మండల కేంద్రానికి చెందిన చాట్లపల్లి సిద్దు( సిద్దు ఫోటో స్టూడియో) సునీత ల కూతురు చాట్లపల్లి అమూల్య డాక్టరేట్ పట్టా పొంది పలువురి ప్రశంసలు, అభినందనలు అందుకున్నారు. ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో ఫ్రీ సీటు సంపాదించుకొని చక్కటి విద్యాభ్యాసం చేసి డాక్టరేట్ పట్టా దక్కించుకుంది. కాన్వకేషన్ రోజు చాట్లపల్లి అమూల్య తల్లిదండ్రులు సిద్దు సునీతలను ఇన్స్టిట్యూట్ వారు ప్రత్యేకంగా అభినందించారు. పేదింట్లో వికసించిన విద్యా కుసుమం అమూల్యను రాజపేటలోని పలువురు శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పేదవారి కష్టాలను స్వయంగా చూసి అనుభవించానని తాను పేదలకు తన వృత్తి ద్వారా సేవ చేస్తానని అమూల్య ఆమె తల్లిదండ్రులు చెప్పారు.

## కొత్త జాల గ్రామంలో బడిబాట



రాజాపేట ఏప్రిల్ 15 ప్రభాతవార్త

తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం లక్ష సాధన కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎం ఈ ఓ, పాముకుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రమేష్ కోరారు. మంగళవారం పాముకుంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం కొత్త జాల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమ ఉద్దేశ్యం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల నమోదు కార్యక్రమం గూర్చి వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు గౌటే బాలరాజు ,దాసరి గణేష్, ఎం. విజయ లక్ష్మి మ్మ, ఎం . సరిత, ఇందిర తదితరులు పాల్గొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల నుండి మంచి స్పందన లభించిందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ఈ సందర్భంగా వివరించారు.

## జాతీయ బెస్ట్ టీచర్ ఎక్స లెన్సీ అవార్డు అందుకున్న హెచ్. ఎం. స్వరూ ;

రాజాపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

రాజపేట మండలం దూది వెంకటాపురం మండల ప్రాథమిక పాఠశాల ఎల్. ఎఫ్. ఎల్. హెచ్. ఎం. గా చక్కటి విధులు నిర్వర్తిస్తున్న బి. స్వరూప జాతీయ బెస్ట్ టీచర్ ఎక్సలెన్సీ అవార్డు 2025 ను దక్కించుకున్నారు. 26 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో వృత్తికి న్యాయం చేస్తూ విద్యార్థులకు చక్కటి బోధన చేస్తూ ఆదర్శంగా నిలవడంతోబట్టి స్వరూప కుజిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ విఆర్ శ్రీనివాసరాజు , సంఖ్య శాస్త్ర కోవిధులు దైవజ్ఞ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై అందజేసి అభినందించారు. తెలంగాణ ఫిలిం క్లబ్బు చైర్మన్ పటాని రామకృష్ణ గౌడ్, ప్రొడ్యూసర్, నటులు తిరుపతి లు ప్రముఖ వ్యాఖ్యాత శ్రీధర్ ఆచార్యులు, జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా, శాసనమండలి చైర్పర్సన్ బండ ప్రకాష్ ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక అతిథిగా గద్దర్ కూతురు సాంస్కృతిక సారధి తెలంగాణ చైర్పర్సన్ వెన్నెల మాట్లాడి అభినందించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

తుంగతుర్తి.ఏప్రిల్ 15. ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్డు తండా, సంగెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని.రైతులునాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఏగ్రేడ్ ధాన్యానికి రూ.2320 బిగ్రేడ్ ధాన్యానికి రూ.2300 ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, అన్నారు రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, సన్నాలకు రూ.500ల బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకాన్ని అమలు చేసి దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మాట తప్పని పార్టీ అని అన్నారు రైతులుకొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ



డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు మోడెం శ్రీలత, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, మజీద్, ఎలగందుల రామచంద్రు, కాకులారపు బిక్షంరెడ్డి, రామనర్సమ్మ, మాజీ సింగిల్ విండో చైర్మన్ సావిత్రమ్మ, సొసైటీ సీఈఓ వందనపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తార, శ్రీలత, కలకోట్ల మల్లేష్, మరగాని వెంకటయ్య, జటంగి లింగయ్య, గౌతమ్ రెడ్డి, కొండగడుపుల ప్రవీణ్ కుమార్, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

తుంగతుర్తి.ఏప్రిల్ 15.



ప్రభాతవార్త రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్డు తండా, సంగెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని.రైతులునాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఏగ్రేడ్ ధాన్యానికి రూ.2320 బిగ్రేడ్ ధాన్యానికి రూ.2300 ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, అన్నారు రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, సన్నాలకు రూ.500ల బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకాన్ని అమలు చేసి దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మాట తప్పని పార్టీ అని అన్నారు రైతులుకొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు మోడెం శ్రీలత, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, మజీద్, ఎలగందుల రామచంద్రు, కాకులారపు బిక్షంరెడ్డి, రామనర్సమ్మ, మాజీ సింగిల్ విండో చైర్మన్ సావిత్రమ్మ, సొసైటీ సీఈఓ వందనపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తార, శ్రీలత, కలకోట్ల మల్లేష్, మరగాని వెంకటయ్య, జటంగి లింగయ్య, గౌతమ్ రెడ్డి, కొండగడుపుల ప్రవీణ్ కుమార్, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కూరెల్ల అనిల్ జన్మదిన వేడుకలు

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు కూరెల్ల అనిల్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాన్ని సిద్దులు గౌడ్,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ గ్రామశాఖ అధ్యక్షుడు పోతగని మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఉగ్గే నరేష్,రంగ స్వామి, బొంత అంజయ్య,గట్టు శేఖర్, కొంగరి విద్యాసాగర్, వేముల గణేష్, గట్టు రాజు, తవిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

.నూతనకల్.. ఏప్రిల్ 15 ప్రభాతవార్త.



.మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ (డబ్ల్యూ ఎఫ్ పీ సి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తేమ,నాణ్యత ప్రమాణాలు,తాలు శాతం లను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు.రైస్ మిల్లర్ల దగ్గర ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కు భారీగా ధాన్యం రాక.

తిరుమలగిరి ఏప్రిల్ 15 ప్రభాతవార్త.

తిరుమలగిరి మార్కెట్ కు మంగళవారం భారీగా ధాన్యం వచ్చిందని మార్కెట్ కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. మార్కెట్కు మంగళవారం 23 వేల 41 బస్తా వచ్చిందని ఆయన తెలిపారు అలాగే తిరుమలగిరి మార్కెట్లో రైతులకు అన్ని సదుపాయాలు సక్రమంగా ఉన్నాయని మార్కెట్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని రైతులు తిరుమలగిరి మార్కెట్ కు వస్తున్నారని వారన్నారు దాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేస్తున్నమన్నారు సరైన సమయంలో మార్కెట్ కాంటాలు వేసి రైతులకు అన్ని విధాలుగా వసతులు ఉన్నావని ఆయన తెలిపారు.



సూర్యాపేట వార్త

## ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మందడి సోమిరెడ్డి..**

నూతనకల్.. ఏప్రిల్ 15 ప్రభాతవార్త..



ఈనెల 27న వరంగల్లు లో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మందడి సోమిరెడ్డి కోరారు.మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ అహర్నిశలు కృషి చేశాడని అన్నారు.బిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలన కాలంలో అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి పేదలకు,రైతులకు, వికలాంగులకు,యువతకు అనేక విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు.ఈనెల 27న వరంగల్ లో జరిగే తెలంగాణ ఆవిర్భావ రజితోత్సవ మహాసభను విజయవంతం చేయాలని,దీనికై ప్రజాప్రతినిధులు,పార్టీ కార్య కర్తలు,నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మొగుళ్ల వెంకన్న, సురేందర్, ఉప్పుల వీరు యాదవ్, వీరమల్ల యాదగిరి,మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

.నూతనకల్.. ఏప్రిల్ 15 ప్రభాతవార్త.



.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దాతలు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ వెంకన్న నాయక్ అన్నారు.మంగళవారంమండల పరిధిలోని జాల్ తండా, సోమ్లాతండా,బక్క హేమ్లా తండా, టీక్య తండా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు దాత కట్టంగూర్ తహసిల్దార్ ప్రసాద్ నాయక్ ఆర్థిక సాయంతో తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాల్లోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గిరిజన ఉద్యోగులు,నాయకులు చేయూతనందివ్వాలని కోరారు. రానున్న విద్యా సంవత్సరంలో తండాల్లోని పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు,షూ,బెల్టులతో పాటు పాఠశాల అభివృద్ధిలో ప్రతి గిరిజన ప్రభుత్వ ఉద్యోగి భాగస్వామి కావాలని కోరారు. తన సొంత ఖర్చులతో జాల్ తండా పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించిన దాత తహసిల్దార్ దేశ్య నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడ్ శంకర్ నాయక్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గుణగంటి శ్రీనివాస్,సామ ఇంద్రారెడ్డి,మన్నెం శ్రీదేవి,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,అంగన్వాడి టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం

### మాజీ మంత్రి, ప్రముఖ హాస్యనటుడు బాబూమోహన్





*చౌటుప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

మతి స్థిమితం లేని అభాగ్యులైన అనాధలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని మాజీ మంత్రి, ప్రముఖ హాస్యనటుడు బాబుమోహన్ అన్నారు. చౌటుప్పల్‌లోని అమ్మా..నాన్న అనాధ ఆశ్రమాన్ని ఆయన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్(ఐజెయు) రాష్ట్ర అద్యక్షులు విరహాత్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు దోనూరి రాంరెడ్డి, పవన్ బాబూ మోహన్ ట్రస్టు ఇంచార్జీ రాజ్‌కుమార్‌లతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపక నిర్వాహకులు గట్టు శంకర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వాగతం పలికారు. ఆశ్రమంలోని పుణ్యలింగేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం, అర్చన, హోమ కార్యక్రమాలను నిర్వహించారు. నూతనగంఆ నిర్మిస్తున్న పుణ్యలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం తనవంతు సహాయంగా ఒక ఇటుకను అందించారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వందలాది మంది అనాధలతో ముచ్చటించారు. ఆశ్రమంలోని అనాధలను చూసి ఒక్క సారిగా చలించిపోయి తనవంతు సహాయ సహకారాలను అందిస్తామని ఆశ్రమ నిర్వాహకుడు గట్టు శంకర్‌కు హామీ ఇచ్చారు. పునర్జన్మ కార్యక్రమంలో భాగంగా అనాధకు తలనీలాలు తీసే కార్యక్రమంలో పాల్గొన్నారు. తన కుమారుడైన పవన్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన పవన్ బాబూమోహన్ చారిటబుల్ ట్రస్టు ద్వారా నిత్యం సమాజంలో పేదరికంలో మగ్గుతున్న దీనులకు విద్యా, వైద్యం, ఆర్థిక సహకారాలను అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇందులో భాంగంగానే అమ్మా..నాన్న అనాధ ఆశ్రమంలోని అనాధలకు ఒక్క రోజు మూడు పూటల అన్నం పెట్టాలన్న లక్ష్యంతో అన్నదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఇక నుంచి ఆశ్రమానికి వంతువంతు సహాయ సహకరాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు శ్రావణి, శ్యామ్ తదితరులున్నారు.

# రైతులు పండించిన ధాన్యంను పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తాం

*చౌటుప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మండలంలోని జైకేసారం గ్రామంలో నాబార్డు ఆద్వర్యంలో మంగళవారం నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చ్నెనగోని అంజయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపిపి ఉప్పు బద్రయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయడం కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో రైతులు పొలాల వద్దనే శుద్ధి చేసుకున్న ధాన్యంను తీసుకరావడంతో కాంటాలు వేగవంతంగా జరుగుతాయన్నారు. దీంతో కేంద్రాల వద్ద ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా సజావుగా కొనుగోలు జరుగుతుందన్నారు. ఇందుకోసం రైతులు సహకరించాలన్నారు. ఈ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, మొగుదాల రమేష్‌గౌడ్, మాజీ సర్పంచు కొర్పూరి సైదులు, ఢిల్లీ శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మందుల శ్రీశైలం, మాదగోని శంకర్ తదితరులున్నారు.




# కాంగ్రెస్ మోసపూరిత వాగ్ధానాలకు నమ్మి గోసపడుతున్న తెలంగాణ ప్రజలు

### ..మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి.

*వలిగొండ ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్ధానాలను నమ్మిన తెలంగాణ ప్రజలు అరిగోసలు పడుతున్నారని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నా రు.మంగళవారం మండల పరిధిలోని మత్స్యగిరి లక్షీ ్మ నరసింహస్వామి దేవస్థానం నుండి యాదగిరి లక్షీ ్మ నరసింహస్వామి దేవాలయం వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పాదయాత్ర ప్రారంభించి మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదిన వరంగల్ నగరంలో బీఆర్‌ఎస్ పార్టీ నిర్వహించనున్న రజతోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ,బీఆర్‌ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన మహాపాదయాత్ర జయప్రదం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపు వాగ్దానాలను నమ్మి ఓట్లు వేసిన తెలంగాణలో వ్యవసాయం నాశనమైపోయి రైతులకు ఎడుపే మిగింలిందని,మహిళలు, కూలీలు,ఆటో కార్మికులు, యువజనులతోపాటు యావత్ తెలంగాణ సమాజం మోసపోయి గోసపడుతున్నదని,కేసీఆర్ పాలనే బాగుందని,కేసీఆర్ ఉంటే బాగుండని తెలంగాణ సమాజం చర్చించుకుంటుందన్నారు. ఈ నెల 27వ తేదిన నిర్వహించే రజతోత్స మహసభ జయప్రదం చేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం,బీఆర్‌ఎస్ యువజన విభాగం చేపట్టిన మహాపాద యాత్ర విజయవంతం కావాలని,వరంగల్ మహాసభకు లక్షలాదిగా ప్రజలు,యువకులు, విద్యార్థులు తరలి వచ్చి బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కు మరింత శక్తిని అందించి జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసీసీబీ మాజీ అధ్యక్షుడు గొంగడి మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి,గాదరి కిషోర్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, క్యామ మల్లేశం, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి,మొగుళ్ల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,పిఎ సి ఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి,కొమిరెలి సంజీవరెడ్డి,డేగల పాండరి, కునపూరి కవిత, పలుసం రమేష్,గూడూరు శేఖర్ రెడ్డి, నాగారం ప్రశాంత్, తొట స్వామి, జానీ తదితరులు పాల్గొన్నారు.






# పోటీ పరీక్షల పుస్తకాల కొనుగోలు కోసం దివీస్ విరాళం

*చౌటుప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తెలంగాణ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఇంటర్ విద్యార్థులు పోటీ పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్, ఫర్నిచర్, శిక్షణ ఇచ్చే అధ్యాపకుల వేతనాల కోసం దివీస్ యాజమాన్యం సౌజన్యంతో సమకూర్చిన రూ.2.40 లక్షల ఆర్థిక సహకారాన్ని పాఠశాల ప్రిన్సిపల్ సరోజమ్మకు మంగళవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ దాతల సహకారంను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. నిధులు సమకూర్చిన దివీస్ యాజమాన్యంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు బి.గోపి, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

# రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*చౌటుప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలక్లు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుగల రాజయ్య అన్నారు. మండలంలోని ఎస్.లింగోటం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ జెల్లా పూలమ్మ మృతి చెందగా, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి సమకూర్చిన రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుమారుడు జెల్లా శేఖర్‌కు రాష్ట్ర నాయకులు కందుల శంకర్, జిల్లా ప్రదాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేశం, కోశాధికారి ఎడ్ల దర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బాతరాజు యాదయ్య, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా డీలర్లకు రూ.5 వేల గౌరవ వేతనం, కనీసం క్వింటాకు రూ.300లు తగ్గకుండా కమీషన్ అందించేలా కృషి చేయాలన్నారు. బియ్యంతో పాటు ఇతర 9 రకాల నిత్యవసర సరుకులను అందించి రేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. అదే విధంగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లుగా బాధ్యతలు స్వీకరించిన ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డిలను మార్కెట్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంజి పాయింట్ అధ్యక్షులు సుర్వి వెంకటేశం, దూడల బుచ్చయ్య, వెన్‌రెడ్డి సురేష్, చిలుకరాజు సత్యం, గుమ్మడి రాజశేఖర్‌రెడ్డి, పబ్బు శ్రీనివాస్, తేలుకుంట్ల రాజేశ్వర్, బొజ్జ వెంకన్న, చిలుకూరి శ్రీనివాస్ తదితరులున్నారు.



# ప్రభుత్వ అధికారులు అవినీతి  పాల్పడితే కేసులు నమోదు చేస్తాం

*తుంగతుర్తి.ఏప్రిల్ 14. ప్రభాతవార్త*

ప్రభుత్వ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏసీబీ డిఎస్పి జగదీష్ చందర్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ షెడ్యూల్ కులాల బాలికల వసతిగృహం లో ఆకస్మికంగా తనిఖీ చేసి  ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వసతి గృహాలలో అవినీతి జరుగుతుందని ఆరోపణలు తమ దృష్టికి వస్తున్నాయని అన్నారు. దీనిలో భాగంగానే తుంగతుర్తి లోని బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశామని అన్నారు ఉదయం ఆరు గంటలకు వసతి గృహానికి చేరుకునే సమయానికి వసతి గృహంలో సిబ్బంది విద్యార్థులు ఎవరూ లేకపోవడంతో ఆశ్చర్యానికి గురయ్యామని అన్నారు తాము వసతి గృహానికి వచ్చిన తర్వాత సిబ్బందిని పిలి చామని అన్నారు. అనంతరం క్రమేపి  విద్యార్థులు వసతి గృహానికి వచ్చారని అన్నారు. వసతి గృహంలో 51 మంది విద్యార్థులు రిజిస్టర్లో నమోదు చేయగా  కేవలం 25 మంది విద్యార్థులు మాత్రమే టిఫిన్ కు వచ్చారని అన్నారు. విద్యార్థులు పాఠశాలలకు పరీక్ష రాయడానికి వెళ్లి తిరిగి సాయంకాలం డిన్నర్ కు కూడా 25 మందే హాజరయ్యారనితెలిపారు. వసతి గృహంలో విద్యార్థులు సిబ్బంది ఇక్కడే ఉండవలసి ఉండగా ఏ ఒక్కరు కూడా ఉండటం లేదని అన్నారు. విద్యార్థులను ఎందుకు హాస్టల్లో పడుకోవటం  లేరని ప్రశ్నించగా తాము పడుకోవడానికి బెడ్లు లేవని వసతి గృహానికి దగ్గరలోనే స్మశాన వాటిక ఉండటం వల్ల భయం వేస్తుందని అందుకే పడుకోవటం లేదని విద్యార్థులుతెలిపారు. వసతి గృహంలో విద్యార్థులకు వచ్చే ఆహార పదార్థాలకు వెంటిలేషన్ లేక ఆహార పదార్థాలు పురుగులు పడుతున్నాయని



ఈ ఆహార పదార్థాలు ఓన్లీ పెట్టడం వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందనిఅన్నారు. వసతి గృహంలో టాయిలెట్స్ బాత్రూంలో అపరిశుభ్రంగా ఉన్నాయని అన్నారు. వసతి గృహానికి వచ్చే  బడ్జెట్ దుర్వినియోగం జరుగుతుందని తమ దృష్టికివచ్చిందని అన్నారు. వసతి గృహ అధికారి మారతమ్మ  రికార్డులు అసంపూర్తిగా ఉన్నాయనికొన్ని రికార్డ్స్ మాత్రమే ఇక్కడఉన్నాయని మరికొన్ని రికార్డ్స్ ఆఫీసులో ఉన్నాయని తెలిపిందని అన్నారు. అన్ని అవినీతి పై తెలంగాణ ఏసీబీ డీజీపీకి నివేదిక అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు లంచాలు తీసుకున్న అవినీతి అక్రమాలకు పాల్పడిన ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్ కు కాల్ చేయాలని కాల్ చేసిన వారి పేరు గోపియంగా ఉంచబడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆడిటర్ ప్రణయ్.ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి. లీగల్ మెట్రాలజీ అధికారి చిట్టిబాబు. శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు ఏసీబీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దాడిరి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

## -మాలమహానాడు జాతీయ అధ్యక్షులు రవి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*



రైస్ మిల్లులో ధాన్యం విక్రయించడానికి వెళ్లిన రైతు నాగరాజుపై దాడి చేసిన మిల్ యాజమాన్యంపైచట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ాళ్లపల్లి రవి అన్నారు.మంగళవారం అసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత రైతు శివనేని నాగరాజును సంఘం జిల్లా అధ్యక్షుడుబొప్పని నగేష్ అధ్వర్యంలో సంఘం ప్రతినిధి బృందం పరామర్శించి అరోగ్య పరిస్థితిపై వైద్యుల్నిఅడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ముండ్లగిరి కాంతయ్య,మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, రాష్ట్ర సామాజిక మాద్యమం అధ్యక్షురాలు పెరుమాళ్లధనమ్మ, శివనేని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సామాజిక సమానత్వం సాధించాలి

## ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి



*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

స్త్రీలకు అన్ని రంగాలలో సామాజిక సమానత్వం సాధించాలని అ ఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి  ్మ అన్నారు. మంగళవారం ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన పూలే అంబేద్కర్ యాదిలో మహిళ హక్కుల పరిరక్షణ యాత్ర హైదరాబాదులో ప్రారంభమై సూర్యాపేట జిల్లా కేంద్రముకు రాత్రి చేరుకుంది. ఈ యాత్రకు ఐద్వా సూర్యాపేట జిల్లా కమిటీ, ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కెవిపిఎస్ సంఘాల నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద  ఘన స్వాగతం పలికారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం నుండి రైతు బజారులోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, మానభంగాలు పెరిగాయని ఆరోపించారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో ఇంకా స్త్రీలు వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. మహిళలు, విద్యార్థులపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలను అరికట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని అన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు భద్రత కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఓటిటీ, వెబ్ సిరీస్ లు, పోర్న్ వెబ్సైట్లను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ దేశంలో గంజాయి, మారక ద్రవ్యాల విక్రయాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టం చేసి కేరళ వామపక్ష ప్రభుత్వం తరహాలో16 రకాల నిత్యవసర వస్తువులను అందించాలన్నారు. కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకటచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ఆశలత, భారతి, షబానా, స్వరూప, నర్మద, ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెన జ్యోతి, ఐద్వాజిల్లా నాయకురాలు పిండిగా నాగమణి, షేక్ ఖాజాబీ, రమాదేవి, చెరుకు ఏకలక్ష్మి  ్మ, కొప్పుల రజిత, సృజన, మంగమ్మ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షాప్రధాన కార్యదర్శి ములకలపల్లి రాములు, సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్, ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం జిల్లా కన్వీనర్ జిల్లా పల్లి నరసింహారావు, ప్రజానాట్యమడలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి అంబేద్కర్ సేవలు స్ఫూర్తిదాయకం

## -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*



నేటి తరానికి అంబేద్కర్ సేవలు స్ఫూర్తిదాయకమని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్అన్నారు. వేములపల్లి మండలం సల్కునూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని తిప్పర్తి మాజీ జడ్పిటిసి తుండు సైదులుగౌడ్,బిసి యువజ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్తో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ పేద, దళిత, బహుజనుతల కోసం అంబేద్కర్ పాటుపడ్డాడని, అయన అశయాలు చాలా గొప్పవని, రాజ్యాంగ నిర్మాత భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఅర్ అంబేద్కర్ అని,బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అయన ఎంతో కృషిచేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలు చట్ట సభల్లో పొందుతున్న రిజర్వేషన్లు అంబేద్కర్ పుణ్యమే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని భాస్కర్, అంజిగౌడ్, విటి, రాంబాబు, శ్రీనివాస్, చిరక్రాంతి, ఉపేందర్, గంగాధర్తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారం తో దొడ్డి కొమరయ్య చిత్ర నిర్మాణం

*ప్రభాత వార్త, నడిగూడెం ,(సూర్యాపేట*

)తెలంగాణ సాయుధ పోరాటమే ఇతివృత్తంగా  దొడ్డి కొమరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని చిత్ర నిర్మాణం చేయడం అభినందనీయమని ప్రముఖ వైద్యులు, అఉంద్రుగొండ దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పూర రామ్మూర్తియాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లులు అన్నారు. దొడ్డి కొమరయ్య జీవిత చరిత్ర చిత్ర నిర్మాణంలో భాగంగా మంగళవారం చిత్ర యూనిట్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి విగ్రహం వద్ద చిత్ర పోస్టర్ను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట రథసారథి భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి అని అన్నారు.  చాకలి ఐలమ్మ ధాన్యంకు కాపాలా కాసే క్రమంలో తుపాకీ కాల్పులకు దొడ్డి కొమరయ్య అక్కడికక్కడే ప్రాణాలు వదిలిన ఆనాటి ఘట్టాలను తెరకెక్కించడం అభినందనీయమన్నారు.  దొడ్డి కొమరయ్య చిత్రాన్ని ప్రజలంతా ఆదరించాలని కోరారు. సినిమా డైరెక్టర్ సేనాపతి మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ చిత్రాన్ని ప్రజల నిర్మిస్తున్నారని,తెలంగాణలోని 243 కులాలను ఏకం చేస్తూ ప్రతి జిల్లాకు 26 మంది చొప్పున 10 వేల రూపాయలు వసూలు చేస్తూ కోటి రూపాయల బడ్జెట్ తో ఈ చిత్ర నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.  ప్రజా సంఘాల నాయకులు బొమ్మిడి లక్ష్మి  ్మనారాయణ, చల్లమల్ల నర్సింహ్మా, భూపతి నారాయణ, మల్లు నాగార్జునరెడ్డి, కొత్తపల్లి శివకుమార్, ముల్కలపల్లి రాములు, తప్పెట్ల శ్రీరాములు, జె.నరసింహరావు, వజ్జ వీరయ్య, కొడి సైదులు, కోడి లింగయ్య, బయ్య మల్లికార్జున్, మన్నె యాదగిరి ఉన్నారు.



# గ్రామాల్లో  సమాచార వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి

## డయల్ 100 కాల్స్ కు వెంటనే స్పందించాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

:గ్రామాల్లో పోలీసు అధికారులు సిబ్బంది పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సమాచార వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశించారు. డయల్ 100 కాల్స్ కు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని పరిష్కరించాలని కోరారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, మండల పరిధిలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టును సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో 5 ఎస్ అమలు తీరు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు.తెలుసుకున్నారు

# విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

ప్రభాత వార్త, నడిగూడెం,(సూర్యాపేట)



జిల్లా ఎస్పీ నరసింహ మంగళవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించి ఫిర్యాదుల నిర్వహణను తనిఖీ చేసినారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ నందు నమోదు చేయాలి, ఫిర్యాదుదారలతో గౌరవంగా, మర్యాదగా నడుచుకుంటూ వారికి పోలీసు సేవలపట్ల నమ్మకం కలిగేలా త్వరితగతిన ప్రాథమిక దర్యాప్తు పూర్తిచేసి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నిర్వహణ, వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలు ఇతర సామాగ్రి పరిశీలించారు. సీసీ కెమెరా కంట్రోల్ సెంటర్ ను పరిశీలించారు, పట్టణంలో సీసీ కెమెరాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలి, సి సి కెమెరాల యొక్క ఉపయోగం ప్రజలకు వివరించాలని అన్నారు. రౌడీ షీటర్స్ పై, ల్యాండ్ గ్రాబర్స్ పై నిఘా ఉంచాలి ఇలాంటి వారి నుండి ప్రజలకు ఇబ్బందులు కలిగినట్లు పిర్యాదులు వస్తే వ్యక్తులు ఎంతటివారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలవాటుగా నేరాలకు పాల్పడే వారిపై, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో పెరుగుతున్న ప్రజల రద్దీ వాహనాల రద్దీ దృష్ట్యా పోలీస్ శాఖ అత్యంత వేగంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వాహనాలు నడుపుతూ ఇతరులను ఇబ్బందులకు గురి చేసే విధంగా పెద్ద శబ్దాలతో వాహనాలు నడిపే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని వాహనాలు సైతం సీజ్ చేయాలని తెలిపినారు, పట్టణంలో నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పల్పడేవారిపై, బహిరంగంగా మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకోవాలి అన్నారు. రాత్రిళ్ళు పెట్రోలింగ్ నిర్వహిస్తూ కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు గమనించాలని అన్నారు. జాతీయరహదారి వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే ఎన్ఫోర్స్మెంట్ కేసులు చేయాలని ఆదేశించారు. పోలీసు సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియపరచాలి, అందరూ కలిసి పని చేయాలని అన్నారు. ఎస్పి వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఎస్సై లు ఆంజనేయులు, సైదులు, ప్రవీణ్, ఏడుకొండలు, సిబ్బంది ఉన్నారు.

# వైభవంగా సుదర్శన హోమములు

మేళ్లచెరువు ఏప్రిల్ 15 ప్రభాతవార్త



స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సుదర్శన హోమములు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, హనుమా చాలీసా పారాయణములు, పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవ లు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అవగాహన కల్పించేందుకు షెడ్యూల్ తయారు చేయాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు అన్ని మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోమంగళవారం భూ భారతి నూతన రెవెన్యూ చట్టం పై అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ మాత నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజు నుండి మొదలు పెట్టడం జరిగిందని రెవెన్యూ సిబ్బంది అందరికీ ఈ చట్టంపై పూర్తి అవగాహన ఉండాలని ప్రతి రోజు ఒక 30 నిమిషాలు భూభారతి పోర్టల్ లో పొందుపరిచిన విషయాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని ఆయన స్పష్టం చేశారు. నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కొరకు వచ్చే ప్రజలతో గౌరవప్రదంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.



రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ములుగు, ఖమ్మం నారాయణపేట, కామారెడ్డిలలో ఒక్కొక్క మండలాన్ని ఎంపిక చేసిందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తాసిల్దార్ లో తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించాలని తెలిపారు ఇతర రాష్ట్రాల నుండి సన్న వడ్లు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు తాసిల్దార్లు కుల ఆదాయ ముద్రవీకరణ పత్రాలను వేంటనె ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన జూనియర్ అసిస్టెంట్లు బాగా పనిచేయాలని అందరూ యువకులే కావున రెవెన్యూ అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట ఆర్టీవో వేణుమాధవరావు, కోదాడ సూర్యనారాయణ, హుజూర్నగర్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డి, సూపరింటెంట్లు సాయి గౌడ్, శ్రీనివాసరాజు, తహసిల్దారులు, డిప్యూటీ తాసిల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో సబ్ కలెక్టర్ ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీసరస్వతిదేవి అలయాల్లో మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ సందర్శించిప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అలయ చైర్మన్ డాక్టర్ శరత్బాబు, అర్చకులు, సిబ్బంది సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ పుట్టిన రోజు సందర్భంగా అయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ హరిబాబు, ఎంఇఓ బాలునాయక్, అర్ఐ. సత్యనారాయణ, ఈవో రామచంద్రప్రసాద్, అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నోటికాడికొచ్చి రోడ్డుపాలైన ధాన్యం

వేములపల్లి, ఏప్రిల్ 15ప్రభాత వార్త

వేములపల్లి మండల కేంద్రంలో అద్దంకి నార్కెట్ పల్లి, రాష్ట్ర రహదారిపై వెనుకాల నుంచి అతివేగంగా వస్తున్న డీ సి ఎం కు, సైడ్ ఇవ్వబోయి పల్టీ కొట్టిన ట్రాక్టర్ ఈ ఘటనలో మాడుగులపల్లి మండలం పూసలపాడు గ్రామానికి చెందిన రైతు మందడి శ్రీధర్ రెడ్డి కి చెందిన వరిపొలం కోసుకొని ధాన్యాన్ని తన సొంత ట్రాక్టర్ లో అమ్మకానికి తరలించే క్రమంలో వేములపల్లి శివారు వద్ద బోల్తా పడగా దాదాపు 55 నుంచి 60 క్వింటాళ్ల ధాన్యం రోడ్డుపా లైనట్లు ప్రభుత్వం, అధికారులు ఆదుకోవాలని రైతు కోరారు.



# వరంగల్ మహాసభను విజయవంతం చేయండి

త్రిపురారం. ప్రభాతవార్త:

వరంగల్ లో ఈనెల 27న నిర్వహించనున్న టిఆర్ఎస్( ప్రస్తుత బారాస) ఆవిర్భావ( రజతోత్సవ ) మహాసభను విజయవంతం చేయాలని ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామ్ చందర్ నాయక్ అన్నారు . మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభ విజయవంత సన్నాహా క సమావేశంలో ఆయన బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర ఆకాంక్షతో ఆవిర్భవించిన ఉద్యమ పార్టీ బారాస అధికారపక్షమైన, విపక్షమైన ప్రజాపక్షంగానే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం ప్రధాన ఎజెండాగా నిరంతరం ప్రజల మధ్యఉంటూ వారి కొరకు పోరాడుతుందన్నారు. ఈ మేరకు రజితోత్సవ మహాసభల్లో పార్టీ పటిష్టత, ప్రజా ఉద్యమ నిర్మాణం కొరకు అధినేత కెసిఆర్ దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ క్యాడర్ ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రజా క్షేత్రంలోనే ఉంటూ ప్రధాన ప్రతిపక్షంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ వారికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, ఫాక్స్ వైస్ చైర్మన్ గుండె బో యిన వెంకన్న యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ కామర్ల జానయ్య, నాయకులు అనుముల శ్రీనివాసరెడ్డి, మడుపు వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి, రాయిన బోయిన వెంకన్న యాదవ్, దస్తగిరి, సుశీల్ నాయక్, బైరం కృష్ణ, సైదా నాయక్, రవి సత్యనారాయణ, సయ్యద్ తదితరులున్నారు.

